జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
సంపుటి 15 సంచిక 306 విశాఖపట్నం సోమవారం 03 జులై 2023 8 పేజీలు వెల : 5.00

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

# గోదావరి-కావేరి అనుసంధానం.. డీపీఆర్ రెడీ

అమరావతి, : గోదావరి-కావేరి అనుసంధానంపై జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ (ఎన్ డబ్ల్యుడీఏ) ఫైనల్ డ్రాఫ్ట్ రూపొందించింది. గోదావరి నుంచి కావేరికి నదీ జలాలను తరలించే అంశంలో వేర్వేరుగా అందిన భాగస్వామ్య రాష్ట్రాలు ప్రతిపాదనలను పరిశీలించిన ఎన్ డబ్ల్యుడీఏ టాస్క్ ఫోర్స్ కమిటీ ఈ మేరకు ఫైనల్ డ్రాఫ్ట్ ను సిద్ధం చేసి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను కూడా రూపొందించింది. డీపీఆర్ ముసాయిదాను ఇప్పటికే భాగస్వామ్య రాష్ట్రాల ముందుంచిన ఎన్ డబ్ల్యూడీఏ వచ్చేనెల 11న నిర్వహించనున్న కీలక సమావేశంలో ఏకాభిప్రాయం సాధించేందుకు ప్రయత్నిస్తోంది. ఏకాభిప్రాయం రాకున్నా ఇదే డీపీఆర్ ను వీలైనంత తొందరలో ఆచరణలో పెట్టేందుకు అవసరమైన సాంకేతిక, న్యాయపరమైన అంశాలపైనా చర్చిస్తోంది. గోదావరి-కృష్ణా-పెన్నా-కావేరి అనుసంధానం కోసం రూ 39,274.92 కోట్ల వ్యయమవుతుందని ఎన్ డబ్ల్యూడీఏ ప్రాథమిక అంచనా. గోదావరి నుంచి కృష్ణా, పెన్నాల మీదుగా కావేరికి నీళ్లు తీసుకెళ్ళేందుకు మొత్తం 1211 కిలోమీటర్ల పొడవున పనులు చేపట్టాల్సి ఉంటుందని డీపీఆర్ లో ఎన్ డబ్ల్యూడీఏ వెల్లడించింది. దీనిలో 299 కిలోమీటర్ల మేర ఉండే గోదావరి-కృష్ణా అనుసంధానానికి రూ 14,765.69 కోట్లు, 393 కిలోమీటర్ల వరకు ఉండే కృష్ణా-పెన్నాకు రూ.9893.05 కోట్లు, 519 కిలోమీటర్లు ఉండే పెన్నా-కావేరి లింక్ కోసం రూ 14,616.18 కోట్లు.. మొత్తం రూ 39,274.92 కోట్లు అవసరమవుతాయని ఎన్ డబ్ల్యుడీఏ అంచనాలు రూపొందించింది.



**చత్తీస్ ఘడ్ వాటా నుంచి కేటాయింపులు**

గోదావరి-కావేరి అనుసంధానానికి గోదావరిలో చత్తీస్ ఘడ్ వాటాగా ఉన్న జలాలను వినియోగించుకోవాలని ఎన్ డబ్ల్యుడీఏ తుది నిర్ణయం తీసుకుని డీపీఆర్ లో కూడా పొందుపర్చింది. గోదావరిలో చత్తీస్ ఘడ్ కు 283 టీ-ఎంసీల వాటా ఉంది. సాంకేతిక కారణాల వల్ల కేటాయింపు జలాల్లో 141 టీ-ఎంసీలను ఆ రాష్ట్రం వినియోగించుకోలేక పోతుంది. గోదావరిలో మిగుల జలాలు లేవని కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) స్పష్టం చేసిన నేపథ్యంలో చత్తీస్ ఘడ్ వినియోగించుకోని 141 టీ-ఎంసీలను గోదావరి-కావేరి అనుసంధానానికి కేటాయించటం ద్వారా భాగస్వామ్య రాష్ట్రాల అభ్యంతరాలకు ముగింపు పలకవచ్చని ఎన్ డబ్ల్యూడీఏ భావిస్తోంది. 141 టీఎంసీల్లో ఏపీకి 41.8 టీఎంసీలు, తెలంగాణకు 42.6 టీఎంసీలు, తమిళనాడుకు 38.6 టీఎంసీలు, కర్ణాటకకు 9.8 టీఎంసీలు, పుదుచ్చేరికి 2.2 టీఎంసీలను కేటాయించేలా ఫైనల్ డ్రాఫ్ట్ సిద్ధమైంది. దీనికి చత్తీస్ ఘడ్ నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. గోదావరిలో తమ వాటా నీళ్ళను అనుసంధానానికి కేటాయించటం అసంబద్ధం.. గోదావరి నీళ్ళను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా అవసరమైన వనరులు సమకూర్చుకుంటు-న్న దశలో అనుసంధానం కోసం తరలించుకుపోవటంపై ప్రశ్నిస్తామనీ, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని చత్తీస్ ఘడ్ అంటోంది.

**ఏపీలో కొత్త ఆయకట్టు**

గోదావరి-కావేరి అనుసంధానం కార్యరూపం దాలిస్తే ఏపీకి కొత్త ఆయకట్టు ఏర్పడనుంది. రాష్ట్రానికి కేటాయించే 41.8 టీఎంసీల్లో 31.39 టీఎంసీలను వ్యవసాయ అవసరాలకూ, మిగిలిన టీఎంసీలను తాగునీరు, పారిశ్రామిక, ఇతర అవసరాలకు వినియోగించనున్నారు. 31.39 టీ-ఎంసీలను సాగు కోసం కేటాయించటం ద్వారా ఏపీలో 2,19,271 హెక్టార్ల కొత్త ఆయకట్టు ఏర్పడనుందని ఎన్ డబ్ల్యుడీఏ డీపీఆర్ లో పొందుపర్చారు. తెలంగాణలోనూ 80 వేల హెక్టార్ల కొత్త ఆయకట్టుతో పాటు 1,58,236 హెక్టార్ల ఆయకట్టు స్థిరీకరణ ఏర్పడుతుందని ఎన్ డబ్ల్యు డీఏ వెల్లడించింది. అదే విధంగా కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లోనూ కొత్త ఆయకట్టుతో పాటు తాగునీటి సమస్య పరిష్కారమవుతుందని ఎన్ డబ్ల్యూడీఏ వెల్లడించింది.

# గిరిజన మహిళలతో కలిసి మోదీ భోజనం..

మధ్యప్రదేశ్: మధ్యప్రదేశ్‌లో శనివారం పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ.. పకారియా, షాదోల్‌లోని పలు సంఘాల నాయకులతో సహా గ్రామ ఫుట్‌బాల్ క్లబ్‌ల కెప్టెన్‌లతో ప్రత్యేకంగా సంభాషించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో పాటు పర్యటించిన ఆయన గ్రామంలోని గిరిజన సంఘం, స్వయం సహాయక సంఘాలు, పెసా కమిటీల లీడర్లతో ఆసక్తికరమైన రీతిలో ముచ్చటించారు. ముఖ్యంగా ఎస్‌హెచ్‌జీ మహిళలతో సంభాషించిన ఆయన వారు చేసిన పనులను తాను కూడా చేయలేనన్నారు. ఈ క్రమంలోనే పలువురు మహిళలు ప్రధాని మోదీ నుంచి ఆర్థిక సలహాలు తీసుకున్నారు.



అనంతరం రాష్ట్రానికి పేరు తెచ్చిన ఫుట్‌బాల్ క్రీడాకారులను కలిసి మాట్లాడారు. ఆపై పకారియా గిరిజనులతో కలిసి ప్రత్యేక భోజనం చేశారు. మధ్యప్రదేశ్‌లో తన పర్యటనలో భాగంగా 2047 నాటికి రక్తహీనతను నిర్మూలించే లక్ష్యంతో షాడోల్‌లో నేషనల్ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. అలాగే లబ్దిదారులకు సికిల్ సెల్ జెనెటిక్ స్టేటస్ కార్డ్‌లను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గిరిజన సంఘాలు, పేదల పట్ల నున్నితంగా వ్యవహరించాయని, గిరిజన మహిళ రాష్ట్రపతి కావడంపై ప్రతిపక్ష పార్టీలు ఎలా స్పందించాయో కూడా చూశామన్నారు. ఇంకా షాడోల్ డివిజన్‌లో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ప్రారంభించినప్పుడు దానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తమ కుటుంబం పేరు పెట్టారని, కానీ శివరాజ్ ప్రభుత్వం ఈ సంప్రదాయానికి స్వస్తి పలికి, విప్లవకారుడు రాజా శంకర్ షా పేరును చింద్వాడ విశ్వవిద్యాలయానికి పెట్టిందని ప్రధాని చెప్పారు.

# జూలై 12న ఏపీ క్యాబినెట్ మీట్..

## ప్రధానంగా చర్చించబోతున్న కీలక అంశాలివే..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూలై నెలలో క్యాబినెట్ సమావేశానికి పిలుపునచ్చింది. ఈ నెల 12న వెలగపూడి సచివాలయంలోని మొదటి బ్లాకులో జరిగే ఈ క్యాబినెట్ సమావేశంలో సీఎం జగన్ పలు విషయాలపై మంత్రులతో చర్చించనున్నారు. ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో జరిగే ఈ సమావేశంలో వచ్చే ఆగస్టులో అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలు, మారుతున్న రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై క్యాబినెట్ మంత్రులతో ఆయన చర్చించే అవకాశం ఉంది.





## అజిత్ తిరుగుబాటు ఆయన వ్యక్తిగతం..: శరద్ పవార్

ముంబై: అజిత్ పవార్ తిరుగుబాటు ఆయన వ్యక్తిగత నిర్ణయమని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) చీఫ్ శరద్ పవార్ తెలిపారు. ఈ తిరుగుబాటును తమ పార్టీ ఆమోదించడం లేదని చెప్పారు. అయితే మహారాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులుగా చేరిన కొంత మంది ఎన్సీపీ సహచరులను అవినీతి ఆరోపణల నుంచి ప్రధాని మోదీ తప్పించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్సీపీ సీనియర్ నేత అజిత్ పవార్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం తన వర్గంతో కలిసి రాజ్‌భవన్‌కు వెళ్లి డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రులుగా ప్రమాణం చేసిన తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి ఏక్‌నాథ్ షిండే-దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వంలో చేరారు.

## స్కూళ్ల విలీనంతో పేదలకు విద్యను దూరం చేస్తున్నారు

# జగన్‌పై లోకేష్ ఫైర్..

నెల్లూరు: ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై టీడీపీ యువ నేత నారా లోకేష్ విమర్శలు గుప్పించారు. "సీఎం జగన్‌కు దోచుకోవడం తప్పించి ప్రజల సమస్యలపై శ్రద్ధ లేదు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉన్నా పట్టించుకునే నాధుడు లేదు. కాంట్రాక్టర్లకు లక్ష కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో టెండర్లు పిలిచినా పరారవుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పోర్టు రోడ్డుని నాలుగ లైన్ల రోడ్డుగా మారుస్తాం. అందరికీ విద్య అనేది ప్రాథమిక హక్కు. స్కూళ్ల విలీనంతో జగన్ పేదలకు విద్యను దూరం చేస్తున్నారు. సంస్కరణల పేరుతో విద్యని నిర్వీర్యం చేస్తున్నారు. నాడు-నేడు పేరుతో వేలకోట్లు దోచుకోవడం తప్ప విద్యాప్రమాణాల మెరుగుదలకు ఎటువంటి నిర్మాణాత్మక చర్యలు తీసుకోవడం లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆకుతోటలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా పాడైపోయిన రహదార్లని యుద్ధప్రాతిపదికన పునర్నిర్మిస్తాం." అని లోకేష్ అన్నారు. "జగన్ అధికారంలోకి వచ్చాక కులానికొక కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటు చేయడం తప్పించి బీసీలకు ఒరిగబెట్టింది ఏమీ లేదు. బీసీలకు చెందాల్సిన రూ.75,760 కోట్లు దారిమళ్లించిన బీసీల ద్రోహి జగన్. అన్యాయాలని ప్రశ్నించిన బీసీలపై దాడులు చేస్తూ గొంతునొక్కాలని చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీలపై రూ.26వేలకు పైగా తప్పుడు కేసులు నమోదు చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తాం. ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి కులవృత్తులు చేసుకునే వారికి 90శాతం సబ్సిడీపై పనిముట్లు అందజేస్తాం. ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తాం. పెద్దఎత్తున పరిశ్రమలు రప్పించి ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. ఉద్యోగం వచ్చేవరకు యువగళం నిధికింద యువతకి రూ.3 వేల పెన్షన్ ఇస్తాం." అని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. కృష్ణపట్నం పోర్టు రోడ్డులో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, నాలుగు లైన్ల రోడ్డు వేయాలని యువగళం పాదయాత్రలో లోకేష్‌కు గుండ్లపాలెం గ్రామస్థులు విన్నవించారు.



మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

# అర్హులెవరూ సంక్షేమ పథకాల పొందకుండా ఉండకూడదన్నదే జగనన్న సురక్ష లక్ష్యం

## నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 2 (ప్రజా పాలన ప్రతినిధి): దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనివిధంగా పరిపాలనను ప్రజల వద్దకు చేరువ చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ లబ్ది అందజేయడమే లక్ష్యంగా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం అని నరసరావుపేట గౌరవ శాసన సభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .దేశంలో ఎక్కడా లేనివిధంగా సిఎం జగన్ ప్రవేశ పెట్టిన "జగనన్న సురక్ష " క్యాంప్ అనే నూతన కార్యక్రమం గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ నియోజవర్గ పరిశీలకులు ఆతుకూరి ఆంజనేయులు , ఆర్టీవో శేశిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ , తహసీల్దార్ మరియు వివిధ శాఖల అధికారులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ఇన్చార్జిలతో కలిసి "జగనన్న సురక్ష" అనే కార్యక్రమం నరసరావుపేట నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభించారు. నరసరావుపేట నియోజకవర్గంలో నరసరావుపేట పట్టణంలోని 09, 01, 26వ వార్డులోని/ రొంపిచర్ల మండలం అలవాల గ్రామంలో ప్రారంభించి. అర్హులు ఎవరూ సంక్షేమ పథకాల పొందకుండా ఉండకూడదనే లక్ష్యంతోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "జగనన్న సురక్ష" కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి మండలానికి రెండు గ్రామ సచివాలయాల్లో "జగనన్న సురక్ష" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. తొలి రోజు నరసరావుపేట నియోజకవర్గంలో శనివారం పట్టణంలోని 09, 01, 26వ వార్డ్/ రొంపిచర్ల మండలం అలవాల గ్రామ సచివాలయాల్లోనూ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. లి వైయస్ జగన్మోహన్ రెడ్డి లి ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన 99% హామీలను ఈ రోజు అమలు చేశారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హత ఉండి కూడా ఇంకా పొందని వారు ఎవరైనా ఉంటే ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియమించుకున్న గృహసారధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రతి గడపబిగడపకు వచ్చి గుర్తించే ప్రక్రియ కొనసాగనుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి వారికి కావాల్సిన 12 రకాల ధ్రువీకరణ పత్రాలను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, జనన ధ్రువీకరణ, మరణ ధ్రువీకరణ, కుటుంబ దృవీకరణ, వివాహ ధ్రువీకరణ, లావాదేవి మ్యుటేషన్లు, ఫోన్ నెంబర్‌కు ఆధార్ అనుసంధానం, పంట సాగు హక్కు



కార్డు వంటి ముఖ్యమైన పత్రాలను తదితర 12 రకాల సర్టిఫికెట్లు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అందజేయనుందన్నారు. అర్హత ఉండి కూడా వివిధ సర్టిఫికెట్ లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసుకోలేకపోతున్నామనుకునే వారి డేటాను ఇప్పటికే ప్రభుత్వం సేకరించడం జరిగిందని ఈ కార్యక్రమంలో రేషన్ కార్డులు అర్హులైన వారికి సర్టిఫికెట్లు మంజూరు చేశారు. ఇక నుంచి నెల రోజులు పాటు ప్రతి రోజూ మండలంలో రెండు గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అందులో ఒక సచివాలయం ఎంపీడీవో గారు, మరొక సచివాలయంలో తహశీల్దారు గారు మిగిలిన అధికారిక సిబ్బంది అంతా ఆయా సచివాలయాల్లో ఉంటూ వెంట వెంటనే సర్టిఫికెట్లు అందజేస్తారన్నారు. 100కి /100% ప్రజలను సంతృప్తి పరచాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. నెలరోజుల పాటు నాయకులు, అధికారులు అంతా కలిసి ఈ కార్యక్రమంలో నిర్వహించుకున్నామన్నారు. ప్రభుత్వ నేరుగా వచ్చి సర్టిఫికెట్లు ఇంటికే ఇవ్వడం అనేది భారతదేశ చరిత్రలో ఒక ఆంధ్రప్రదేశ్ లోనే ఇలా జరుగుతుందని తాను భావిస్తున్నట్లుగా చెప్పారు. జగనన్న సురక్ష అనే కార్యక్రమం చాలా గొప్పదని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రజలను లిగౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వం ఉన్నత అధికారులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గృహసారథులు, కన్వీనర్లు, వార్డ్ ఇంచార్జిలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా అభిమానులు, వార్డు లబ్ధిదారులు, సోషల్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపాలెం సీలింగ్ భూమి సమస్యపై ఏపీ ఆర్ సి ఎస్ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్: కర్నాకుల



జగ్గంపేట : తమ సాగులో ఉన్న సీలింగ్ భూములలో హెచ్చరిక బోరులు తొలగించి , తమకే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ జగ్గంపేట మండలం, గుర్రంపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ గుర్రంపాలెం గ్రామం సర్వే నెం.270/2%నూ% లో గుట్టలు ,డొంకలు, తుప్పలు, పెద్దపెద్ద పనికిరాని చెట్లతో ఉన్న సుమారు పది ఎకరాల 9 సెంట్లు సీలింగ్ భూమిని గత 20 సంవత్సరాల క్రితం ఎస్సీ, బీసీ కులాలకు చెందిన నిరుపేదలు వ్యయ, ప్రయాసలతో చదును చేసి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఇటీవల భూమి రేట్లు పెరగడంతో ఆ భూములపై పెత్తందార్ల(వైసీపీ నాయకులు) కన్ను పడిందని, ఆ భూములను కాజేయడానికి జగ్గంపేట ఎమ్మార్వో గారితో చేతులు కలిపి రికార్డులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఆరోపించారు. అందులో భాగంగానే పేదల సాగులో ఉన్న భూమిలో హెచ్చరిక బోర్డులు వెలిశాయని వారు విమర్శించారు. దీనికి స్థానిక ఎమ్మెల్యే గారు కూడా సపోర్ట్ చేస్తున్నారన్నారు. గతంలో ఈ భూములలో నాలుగు ఎకరాల సుమారు భూములను రికార్డులు సృష్టించి పెత్తందారులు స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ భూమి సమస్యలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, పెత్తందారులకు కొమ్ముకాస్తున్న జగ్గంపేట ఎమ్మార్వో పై చర్యలు తీసుకోవాలని, పేదల సాగులో ఉన్న సీలింగ్ భూములలో హెచ్చరిక బోర్డులు తొలగించి , సాగుదారులకే పట్టాలు ఇవ్వాలని కోరుతూ కాకినాడ కలెక్టర్ లో రేపు (3.7.2023)జరుగు స్పందనలో కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం ఇచ్చుటకు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టమన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతు కూలీలు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి దేశెట్టి సురేష్, చేదులూరి లక్ష్మి, వడ్లమూరి ఏసురత్నం, గోనుపాటి బుజ్జి తదితరులు నాయకత్వం వహించారు.

## రాజుపాలెం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

రాజుపాలెం ప్రజాపాలన :పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ రాజుపాలెం మండల కేంద్రంలో సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొర్రా అప్పారావు రాజుపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట



నరసయ్య ఆధ్వర్యంలో ఆదిత్య మల్టీస్పెషల్టి హాస్పిటల్ వారి నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అనారోగ్యంతో ఉన్నవారు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అలానే ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కన్వీనర్ లు ముప్పాళ్ళ సిరిగిరి పవన్, సత్తెనపల్లి నాగేశ్వరావు, నకరికల్లు లక్ష్మి, రాజుపాలెం గ్రామ కన్వీనర్ నారపు శెట్టి కోటేశ్వరావు, పలువురు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శీలం దివ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ పరామర్శ 50,000 ఆర్ధికసాయం



నందిగామ జూలై 2 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణంలోని 7 వ వార్డుకు చెందిన శీలం రాజారావు– సుమతి కుమార్తె శీలం దివ్య (24) గత మూడు రోజుల క్రితం కెఎంఆర్ ఆసుపత్రి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా శనివారం రాత్రి వారి కుటుంబ సభ్యులను శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పరామర్శించారు. 50 వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. శీలం రాజారావు రెండవ కుమార్తెకు వా లంటీర్ గా అవకాశం కల్పిస్తామని, తీవ్ర విషాదంలో ఉన్న వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అయన అన్నారుఈ కార్యక్రమంలో కో ఆ ప్షన్ సభ్యులు మన్నెం దాసు, పిల్లి జయరాజు, యార్ల గడ్డ సత్యనారాయణ ప్రసాద్, బెజవాడ రాజశేఖర్, ప రిమి కిషోర్ తదితరులు పాల్గొన్నారు .

## ఇది రాష్ట్రమా..? రావణ కాష్టమా..?



మచిలీపట్నం టౌన్ జూలై 02 : ప్రజాపాలన :మచిలీపట్నంలో వైసీపీ కార్పొరేటర్ వేధింపులు భరించలేక శానిటేషన్ వర్కర్ యర్రంశెట్టి వీర్రాజు ఆత్మహత్యాయత్నం..... చికిత్స పొందుతున్న వీర్రాజుని పరామర్శించిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర.నిన్న కాక మొన్న ఉల్లింగి పాలెం లో నివాసం ఉంటున్న సచివాలయం ఉద్యోగి లక్ష్మీ ప్రసన్న అనే మహిళా పోలీస్ వైసిపి నాయకుల వేధింపులు భరించలేక సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసం మీదే నిరసన తెలియజేసిన దిక్కు మొక్కు లేకుండా పోయింది..నిన్న అవనిగడ్డలో అంగన్వాడి టీచర్ కు వేధింపులు..ఈ రోజు మచిలీపట్నంలో వైసీపీ కార్పొరేటర్ వేధింపులు భరించలేక మచిలీపట్నం మున్సిపాలిటీలో శానిటేషన్ వర్కర్ గా పనిచేస్తున్న యర్రంశెట్టి వీర్రాజు ఆత్మహత్యాయత్నం... గత నాలుగు నెలలుగా జీతాలు అందించకుండా ఉద్యోగం తీసివేస్తామంటూ వేధింపులకు గురి చేస్తున్న మచిలీపట్నం వైసిపి కార్పొరేటర్. ఈ రోజు ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న వీర్రాజు. బంధువులు సమయానికి ఆసుపత్రికి తీసుకొని వెళ్లి చికిత్స అందించిన



కారణంగా ప్రాణాలతో బయటపడ్డ వీర్రాజు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీర్రాజు ని పరామర్శించి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని. తక్షణమే కార్మిక కర్షకులను అధికార మతంతో నానా ఇబ్బందులు పెడుతున్న వైసిపి గుండాలను అదుపు చేయాలని , లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకుంటారని తెలియజేసిన మాజీ మంత్రి వర్యులు పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర. వారితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పిప్పళ్ళ వెంకట కాంతారావు, బొడ్డు శ్రీను, బొడ్డు ప్రసాద్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండా వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ



నందిగామ జూలై 2 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలో కొత్త బెల్లంకొండ వారి పాలెం గ్రామం నందు మాజీ శాసన సభ్యురాలు తంగిరాలసౌమ్య కొండా వెంకటేశ్వర్లు పెద్దకర్మ కార్యక్రమమునకు హాజరైన ఆ యన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అ ర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భ గవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## చెంబెటి వెంకటేశ్వరకి ఘన నివాళులర్పించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



వత్సవాయి జూలై 2 ప్రజాపాలన ప్రతినిధి: మండలప రిధిలో, దబ్బాకుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియ ర్ నాయకులు, మండల ఎంపీపీ చెంబేటి వెంకటేశ్వర రావు దశదిన కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పా ల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించా రు.

## పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి: చేయూత సంస్థ అధ్యక్షులు డా. రవికుమార్



కాకినాడ రూరల్ : పర్యావరణం పట్ల ప్రేమతో పాటు బాధ్యత ఉంటేనే భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించగలం అని చేయూత సంస్థ అధ్యక్షుడు డా. రవి కుమార్ పిలుపునిచ్చారు. స్వచ్ భారత్ లో భాగంగా స్వచ్ కాకినాడ చేయాలనే సంకల్పంతో వాకలపూడి ఎన్.టి.ఆర్.బీచ్ లో సంస్థ ప్రతినిధులు, రోటరీ–చేయూత భవన్ చిన్నారులు, స్థానిక ప్రజలు కలిసి స్వచ్ సాగర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. బీచ్ లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు,చెత్త ను ఏరివేసి శుభ్రం చేశారు. ప్రతీ ఆదివారం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు స్వచ్ సాగర్ – బీచ్ క్లీన్ అప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆసక్తి గలవారు పాల్గొనవచ్చునని తెలిపారు.ప్రతీ ఒక్కరూ పర్యావరణ స్పృహ ని కలిగి,ప్రకృతి ప్రేమికులుగ ఉండి బాధ్యత తో వ్యర్ధ పదార్థాలను సక్రమంగా నిర్వహిస్తేనే మానవాళికి శ్రేయస్కరం తెలిపారు.లిఈ కార్యక్రమంలో చేయూత సంస్థ కార్యదర్శి అలీం, ఆర్థిక కార్యదర్శి చింతా నారాయణ మూర్తి, అసోసియేట్ అధ్యక్షుడు బాషా, సభ్యులు అజహర్, పవన్, మాధవ్, చక్రి, వెంకీ, సత్యనారాయణ, మనోజ్ చుగాని మహిళా విభాగం అధ్యక్షురాలు సురభి శారద, అంగడ లక్ష్మీ,సుల్తానా, రేఖరెడ్డి అత్యధిక సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## మెయిన్ పైపులైను పగడం వలన వాటర్ లెవెల్ తగ్గటం వలన మంచినీటి సమస్య ఎదురయింది: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి





పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 2 (ప్రజా పాలన ప్రతినిధి. )మెయిన్ పైప్ లైన్ పగలటం వలన శాంతినగర్లో వాటర్ స్టోరేజ్ కొంత లెవెల్ తగ్గటం వలన మంచినీటి సమస్య వచ్చిందని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఆదివారం రావిపాడు రోడ్ శాంతినగర్ లోని నరసరావుపేట పురపాలక సంఘ సంబంధించిన మంచినీటి సరఫరా కేంద్రాన్ని మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . వాటర్ ఫిల్టర్ యూనిట్ వద్ద అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా నరసరావుపేట ప్రజలకు మంచినీటి సమస్య ఎదురయిందని అన్నారు. మెయిన్ పైపు రిపేరు, మంచినీరు స్టోరేజ్ తగ్గటం వలన ఈ సమస్య వచ్చిందని తెలిపారు. మెయిన్ పైపులైను రిపేర్ చేశామని మంచినీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎత్తైన ప్రాంతాలకు మంచినీరు అందడం లేదని తెలిపారని వాళ్లకు వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటిని పంపిస్తామని తెలిపారు .ఎండాకాలం కావడంవలన మంచినీటి స్టోరేజ్ వద్ద 6 యూనిట్లు ఉండాల్సిందే నాలుగు యూనిట్లు మంచినీరు ఉందని ఈ విషయమై నీటి శాఖ మంత్రి ని, పల్నాడు జిల్లా కలెక్టర్ సంప్రదించామని తెలిపారు. సాగర్ నుండే వచ్చేవాటరుకు నాలుగు టీఎంసీలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని నరసరావుపేట ప్రజలకు ఎలాంటి మంచినీటి సమస్య లేకుండా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు డి ఈ మరియు వివిధ కార్పొరేషన్ చైర్మన్స్ వెంకటేశ్వర్లు, స్వామి మాస్టర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల ఎజ్రా, నేలటూరి మురళి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ ఫౌండేషన్, డెక్కన్ ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



మంచిర్యాల టౌన్, జూలై 02, ప్రజాపాలన: ఆలయ ఫౌండేషన్, డెక్కన్ ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఆదివారం డెక్కన్ ఎలక్ట్రానిక్స్ లో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పరికిపల్ల నరహరి ఐఏఎస్ హాజరై ప్రారంభోత్సవం చేశారు. సేకరించిన రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సొసైటీ కి అందించారు. అనంతరం డెక్కన్ ఎలక్ట్రానిక్స్ అధినేత మూగల మహేష్ మాట్లాడుతూ రక్తం ప్లాస్మా ద్వారా ఒక యూనిట్ నుండి నాలుగు ప్రాణాలను కాపాడడం జరుగుతుందని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్లెడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారికి సహాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారం తాసిల్దార్ ఇ. కిషన్ కలెక్టరేట్ ఎ ఒ సంతోష్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ చందూరి మహేందర్ చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్ గ కరీంనగర్ సిఐ గోపికృష్ణ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొత్త సత్తయ్య అడ్వకేట్ చిట్ల రమేష్ డాక్టర్ చుంచు కిరణ్ ఎ డి ఇ స్వామి అక్బరుద్దీన్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలి వెళ్లిన మండల బిజెపి నాయకులు



శంకరపట్నం జూలై 02 ప్రజాపాలన విలేఖరి:శంకరపట్నం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా గుండ్లపల్లిలో జరిగే బహిరంగ సభకు అన్ని గ్రామాల మండల బిజెపి నాయకులు ప్రజలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగ జైపాల్, మండల ప్రధాన కార్యదర్శులు నరేందర్, సంపత్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కనకం సాగర్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు బిజిలి సారయ్య, బూత్ అధ్యక్షులు రవి, రమేష్, శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

## ఎక్లాస్ పూర్లో వీనస్ హాస్పిటల్ మెడికల్ క్యాంపు



సైదాపూర్ / ప్రజా పాలన జూలై 02: సైదాపూర్ ఎగ్లాస్పూర్ గ్రామ పంచాయతీ ఆవరణలోని వీనస్ హాస్పిట్ కేశవపట్నం వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయనైనది.ప్రజలకు ఉచిత వైద్యం చేయడం జరిగింది. ప్రజలకు హాస్పిటల్లో 24/7 24 గంటలు అందుబాటులో ఉంటామని మెరుగైన వైద్యం చేస్తామని డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి అన్నారు కార్యక్రమంలో సర్పంచ్ కొత్త రాజిరెడ్డి మేనేమెంట్ దిలీప్. వేణు స్టాప్.గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో వైద్యులకు ఘనంగా సత్కారం



మంచిర్యాల టౌన్, జూలై 02, ప్రజాపాలన : మంచిర్యాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి డాక్టర్స్ డేను పురస్కరించుకుని వాసవీ క్లబ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రముఖ వైద్యులను ఘనంగా సత్కరించారు. జిల్లాలోని రీజియన్ 1, రీజియన్ 2 పరిధిలోని వాసవీక్లబ్ మంచిర్యాల, వాసవి వనితా క్లబ్, వాసవి కపుల్స్ క్లబ్, వాసవి యూత్ క్లబ్, విజయం టీచర్స్ క్లబ్ మంచిర్యాల సంయుక్తంగా ఒకే వేదికపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వాసవి క్లబ్ గవర్నర్ కొండ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదట ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ గోలి పూర్ణచందర్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ నలుమాసు శ్రీనివాస్, డాక్టర్ నలుమాసు శ్రీదేవి, డాక్టర్ జైన రామకృష్ణ, డాక్టర్ జైన సరిత, డాక్టర్ మోహన్, డాక్టర్ చీకోటి శ్రీకాంత్, డాక్టర్ కండే కృష్ణ, డాక్టర్ రావికంటి వంశీకృష్ణ, డాక్టర్ పవిత్ర, డాక్టర్ అరుణషు, డాక్టర్ దివ్య, డాక్టర్ పుల్లూరి శ్రీధర్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ కొండ చంద్రశేఖర్ మాట్లాడుతూ, వాసవిక్లబ్ గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలో మంచిర్యాల పరిసర ప్రాంతంలో నిరుపేదలకు వైద్య సేవలను అందించడానికి మెగా వైద్య శిబిరంను మంచిర్యాలలోని వైద్యుల సహకారంతో చేపట్టడానికి తమ వంతు కృషి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ రీజియన్ చైర్మన్లు కొంకుముట్టి వెంకటేశ్వర్లు, అక్కెనపెల్లి రవీందర్, అంతర్జాతీయ ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు పుల్లూరి బాలమోహన్, దొంతుల ముఖేష్, క్యాబినెట్ సెక్రటరి అప్పాల శ్రీధర్, జోన్ చైర్మన్లు కేశెట్టి వంశీకృష్ణ, గౌరిశెట్టి ధనలక్ష్మి, జిల్లా వికెఎస్పి ఇంచార్జి వుత్తూరి రమేష్, మంచిర్యాల వాసవీక్లబ్ అధ్యక్షుడు నలుమాసు ప్రవీణ్, కార్యదర్శి ఎర్రం వెంకటేష్, కోశాధికారి చిలువేరు మహేష్, వనితా క్లబ్ అధ్యక్షురాలు మోటూరి సరిత, కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు అయిత శ్రీనివాస్, కార్యదర్శి చిటుమల్ల శ్రీనివాస్, కోశాధికారి కొడిత్యాల వెంకట ప్రసాద్, యూత్ క్లబ్ అధ్యక్షుడు తాటిపెల్లి సాయివర్ధన్, కార్యదర్శి కేశ సాయిశరత్, కోశాధికారి సంక శివహేమంత్, విజయం టీచర్స్ క్లబ్ అధ్యక్షులు దైద సరిత, కార్యదర్శి నార్ల సరిత, కోశాధికారి మోటూరి అర్పిత తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### రాష్ట్ర కోశాధికారి యల్క సోమయ్య గౌడ్ డిమాండ్



మంచిర్యాల టౌన్, జూలై 02, ప్రజాపాలన: అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సి ఐ టి యు రాష్ట్ర కోశాధికారి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. ఆదివారం చెన్నూరు మండల కేంద్రంలోని పద్మా నగర్ గుడిసె వాసుల ప్రాంగణంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో జులై 3న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది పేదలు గత 9 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు కట్టిస్తాదని ఎదురుచూస్తున్న నేటికీ పేదలకు ఇండ్లు కట్టించిన పాపాన పోలేదని లక్షల్లో పేదలు ఇల్లు కావాలని అడుగుతుంటే ప్రభుత్వం వందల్లో ఇల్లు నిర్మిస్తుందని ఆరోపించారు. గృహ లక్ష్మి పథకం కింద ప్రతి ఇంటి నిర్మాణానికి 3లక్షలు రూపాయలు సరిపోవని పెరిగిన లేబర్ ఖర్చులు, స్టీల్ ,గృహ నిర్మాణ వస్తువుల ధరలు, సిమెంటు, ఇటుక ,ఇసుక ధరలు బాగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అనేక జిల్లాలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేశారని నిర్మాణం చేపట్టి సంవత్సరాలు గడుస్తున్న లబ్ధిదారులను ఎంపిక చేసి పంపిణీ చేయలేకపోవడం సిగ్గుచేటని అన్నారు. బీసీ లకు లక్ష రూపాయల రుణం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మొదటి విడత వికలాంగులకు, ఒంటరి మహిళలకు ఇస్తామని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి వృత్తిదారుడికి లక్ష రూపాయల రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితులందరికీ దళిత బంధు పథకాన్ని అన్ని గ్రామాలలో అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం కన్వీనర్ సిహెచ్ తిరుపతి, శ్యాంసుందర్, సంపత్, కలమ్మ, రాజన్న, రమేష్, రాజశేఖర్, మల్లేశ్వరరావు, సతీష్, సురేష్, బాబు, సైదులు, వెంకటేశ్వర్లు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మల్లవరం లిఫ్ట్ ఇరిగేషన్ ను నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీకే దక్కుతుంది



జగ్గంపేట భవిష్యత్తుకు భరోసా కార్యక్రమం లో భాగంగా బస్సు యాత్ర చేపట్టినటువంటి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగ్గంపేట మాజీ శాసనసభ చేతుల నెహ్రూ... జగ్గంపేట నుండి ప్రారంభమైన ఈ బస్సు యాత్ర కొత్తూరు, రాజపూడి మీదగా గోకవరం మండలం లోని భూపతిపాలెం మల్లవరం గ్రామాల మీద సాగింది. ఈ బస్సు యాత్రలో టిడిపి శ్రేణులు, ప్రజలు నెహ్రూ కి బ్రహ్మరథం పట్టారు.ఈ యాత్రలో భాగంగా భూపతిపాలెం గురుకుల పాఠశాల వద్దకు చేరుకున్న నెహ్రూ మాట్లాడుతూ.. రెండు కోట్ల రూపాయలతో సుమారు 70% శాతం పనులు జరిగాయాని ఇంకా 30%శాతం అసంపూర్ణంగా మిగిలిపోయిన డార్మెటరీ పనులను పూర్తి చేయలేక పోయిందని వైసీపీ ప్రభుత్వానికి అభివృద్ధి తెలియదని హాస్టల్ నుండి సెల్ఫీ చాలెంజ్ విసిరారు. అక్కడనుండి మల్లవరం లిఫ్ట్ ఇరిగేషన్ వద్దకు బస్సు యాత్ర చేరుకుంది. లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద నెహ్రూ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ను ఒప్పించి 132 కోట్లతో మల్లవరం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపడితే.. ఈ ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుని నిర్వీరం చేసిందని, ఇది చేతగాని ప్రభుత్వమని నెహ్రూ అన్నారు. సుమారు 9 వేల ఎకరాలకు సాగునీరు , మూడు గ్రామాలకు త్రాగునీరు అందించే కార్యక్రమం టిడిపి చేపట్టి పనులు ప్రారంభించడం జరిగిందని కానీ దురదృష్టవశాత్తు వైసిపి అధికారం చేపట్టి ఈ ప్రాజెక్టును నిర్వీర్యం చేసిందని నెహ్రూ అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తవుతే గడిచిన ఈ నాలుగు సంవత్సరాలలో మూడు ఖరీఫ్ పంటలు, మూడు రబీ పంటలు పండేవని నెహ్రూ గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం చేతకానితనానికి నేను సెల్ఫీ చాలెంజ్ విసురుతున్నానని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్, శాసన మండలి మాజీ చైర్మన్, కొత్తపేట నియోజవర్గ ఇన్చార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం, కాకినాడ మాజీ శాసనసభ్యురాలు పిల్లి అనంతలక్ష్మి, రాజానగరం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్, పిఠాపురం మాజీ శాసనసభ్యులు వర్మ, కాకినాడ మాజీ మేయర్ సుంకర పావని, రంపచోడవరం మాజీ శాసనసభ్యురాలువంతల రాజేశ్వరి, ఆకుల రామకృష్ణ,వాసిరెడ్డి దాసు, మెట్ల రాంజీ, పేరాబత్తుల రాజశేఖర్, సత్య ప్రభ, నాలుగు మండలాల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జ్ లు, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ, మండల,గ్రామస్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేశవపట్నంలో ఉచిత యోగా శిక్షణ శిబిరం



శంకరపట్నం జూలై 02 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేటి నుంచీ 15 రోజులపాటు ఉచిత యోగా శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంగోజు సంపత్ తెలియజేశారు. యోగా గురువు గోపు శ్రీనివాస్ రెడ్డి శిక్షణలో సోమవారం నుండి 15 రోజులపాటు కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత యోగా తరగతుల ప్రత్యేక శిబిరం జరుగుతుందని తెలియజేశారు. ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు గంటసేపు నిర్వహించే ఈ కార్యక్రమానికి గ్రామంలోని యువకులు, మహిళలు, ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చునని తెలిపారు.

## అజరామరుడు సాయి చంద్: జి.చెన్నయ్య





హైదరాబాద్ 2 జులై ప్రజాపాలన: తెలంగాణ మలిదశ ఉద్యమంలో తనదైన శైలిలో పాటలను కైగట్టి పాడి ఎందరో అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారు వేద సాయిచంద్. ఉద్యమకారుడు కవి గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ అయిన స్వర్గీయ సాయి చంద్ అజరామరుడు అని మాల ప్రజా సంఘాల జేఏసీ కన్నీటి నివాళు లర్పించింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి భవన్ మింట్ కాంపౌండ్ లో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ బూర్గుల వెంకటేశ్వర్ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా పెద్ద ఎత్తున ర్యాలీ బయలుదేరి డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చెన్నయ్య మాట్లాడుతూ... సాయి చంద్ అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరనిలోటు అని అన్నారు. భావి తరాలు ఒక గొప్ప గాయకుడు, నాయకుడు మీరు ఉద్యమకారున్ని కోల్పోయాం అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకుపోయే వారిలో సాయి చందు ముందుండే వారు. తెలంగాణ ముఖ్యమంత్రి తో పాటు ప్రభుత్వంలోని పెద్దలందరికీ సాయి చంద్ ఎంతో ప్రీతి పాత్రుడని చెన్నయ్య ఈ సందర్భంగా కొనియాడారు. వర్కింగ్ చైర్మన్లు కరణం కిషన్, బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్,పేరోజీ మహేశ్వర్ మన్నే శ్రీధర్ రావు శ్రీమతి ఇందిరా పుణ్య భాను ప్రకాష్ తదితరులు మాట్లాడుతూ... దళిత జాతి ఒక నిబద్ధత నిక్కచ్చి కలిగిన గొప్ప నేతను కోల్పోయిందని అన్నారు. సాయి చంద్ అకాల మరణం దళిత బహు జనులకు తీరని లోటు అని అన్నారు. స్వర్గీయ సాయి చంద్ కుటుంబానికి మాల ప్రజాసంఘాల జేఏసీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో భైండ్ల శ్రీనివాస్, బంగి ఆనంద్ రావు, లక్ష్మీ నరసయ్య, ఎం సాయి, నాథ శ్రీనివాసరావు, గుమ్మడి హరినాథ్, పీఎం దాసు, ఎస్. సురేష్, బాపనపల్లి ప్రమోద్,శశికాంత్,పల్నాడు జిల్లా అధ్యక్షుడు పౌల్, సుధాకర్ తదితరులు పాల్గొని స్వర్గీయ సాయి చంద్ కు ఘనంగా నివాళులు అర్పించారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

సోమవారం 03, జులై 2023

# స్మారక సదనం విలువ పెంచే పరిశోధనలు కావాలి

తెలంగాణ యోధుల మ్యూజియం 'అమర జ్యోతి'ని ముఖ్యమంత్రి కేసీఆర్ జాతికి అంకితం చేశారు. ఇక ఆ స్మారక సదనాన్ని నిజమైన, ఆకర్షణీయమైన స్ఫూర్తి కేంద్రంగా తీర్చిదిద్దుకునే బాధ్యత పరిశోధకులపైన ఉంది. అమరజ్యోతి భవనం లోపల ఆయా అమరుల స్మారకాలు, రచనలు, ప్రసంగాల ఆడియో వీడియో క్లిప్పులను చూసి తెలంగాణ యువత స్ఫూర్తి పొందే విధంగా పరిశోధన జరగాలి. అలాగే అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి. ముఖ్యంగా నాలుగు కోణాల్లో పరిశోధనలు సాగించి ప్రదర్శనలు నిర్వహిస్తే ప్రయోజనం ఉంటుంది. అవి: 1) అమరుల స్మారకాల ప్రదర్శన, 2) అమరుల పోరాట ఘట్టాల ప్రదర్శన, 3) అమరుల కథనాల ప్రదర్శన, 4) అమరుల గాథల ప్రదర్శన. అమరుల స్మారకాల ప్రదర్శనలో భాగంగా ప్రత్యేకమైన గ్యాలరీలలో 1879–2014 మధ్య, అంటే ఆ 135 సంవత్సరాల కాలంలో తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వందలు, వేలాది అమరుల ఫోటోలు, చిత్రాలు, విగ్రహాలు, వారి ఇళ్ళు, వారు పోరాడిన స్థలాలు, అమరత్వం పొందిన స్థలాలు, వారి సంతకాలు, లేఖలు, డైరీలు, రచనలు మొదలైనవి సేకరించి ప్రదర్శనకు పెట్టాలి. అలాగే అమరుల పోరాట ఘట్టాల ప్రదర్శనను ఆకర్షణీయంగా మలచడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి. ఇందుకోసం ఆయా పోరాట ఘట్టాలు జరిగిన ప్రదేశాలపై సేకరించగలిగిన ఆడియో వీడియో క్లిప్పింగులను చొప్పించుకుంటూ కొత్తగా కూడా నిష్ణాతులతో షూటింగ్ చేయించి ప్రేక్షకులకు స్ఫూర్తిని కలిగించే విధంగా ఏర్పాట్లు చేయాలి. ఇందుకు ఏ.ఆర్ (ఆగ్మెంటెడ్ రియాలిటీ), వి.ఆర్ (వర్చ్యువల్ రియాలిటీ), ప్రొజెక్షన్ మ్యాపింగ్, వాక్ త్రూ మొదలైన టెక్నాలజీలను వాడాలి. ఇప్పటికే ఇలాంటి టెక్నాలజీలను అహ్మదాబాద్‌లోని దండి కుటీర్ (ఉప్పు సత్యాగ్రహం) మ్యూజియంలో, ఢిల్లీలోని ప్రధానమంత్రి సంగ్రహాలయంలో వినియోగించారు. అలాగే ఈ ప్రదర్శనలో కథనాలనూ భాగం చేయాలి. ఒక్కో పోరాట ఘట్టానికి సంబంధించి ఆ పోరాటంలో పాల్గొన్న వీరుల రాతపూర్వక కథనాలు, ఆడియో కథనాలు, వీడియో కథనాలు, కొందరు పోరాట యోధులు రచించిన పుస్తకాలు కూడా అందుబాటులో ఉన్నాయి. మన అదృష్టంకొద్దీ ఇంకా పలువురు పోరాట యోధులు బతికి ఉన్నారు కాబట్టి వారి కథనాలను కొత్తగా రికార్డు చేయవచ్చు. ఇలాంటి కథనాలు ఆయా పోరాట ఘట్టాలకు సంబంధించిన సాధికారిక సమాచారాన్నివ్వడం మాత్రమే కాకుండా వీక్షకులకు స్ఫూర్తినిస్తాయి. ఇప్పటికే అమరజ్యోతి భవనంలో ఉన్న గ్రంథాలయాన్ని ఈ కోణంలో అభివృద్ధి చేయాలి. గత శతాబ్దన్నర కాలంలో ఆయా తెలంగాణ పోరాట ఘట్టాలను పలువురు కవిగాయకులు గానం చేశారు, గాథలుగా ప్రదర్శించారు. ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇది పోరాట వారసత్వ సంస్కృతి. ఇది ఇలాగే కొనసాగి భావి తరాలకు స్ఫూర్తినివ్వాలంటే ఆయా గాథలను సేకరించి, భద్రపరిచి, ఆసక్తి గలవారికి అందుబాటులో ఉంచాలి. అదే విధంగా తెలంగాణలో జరిగిన కొన్ని పోరాటాలు దేశ పోరాట చరిత్రలోనూ, మరికొన్ని ప్రపంచ పోరాట చరిత్రలోనే అరుదైనవి. వాటిపై విషయ నిపుణులు గ్రంథాలు రచించారు. వాటిని కూడా పరిశోధకులకు, విద్యార్థులకు, సందర్శకులకు అందుబాటులో ఉంచాలి. ఈ నాలుగు కోణాల్లోనూ నాలుగు రకాలైన కృషి శాస్త్రీయంగా, సమగ్రంగా జరగడానికి విషయ నిపుణులతో ఒక సెర్చ్ కమిటీ ఏర్పాటు చేయాలి. ఈ కమిటీ ఆయా పోరాట ఘట్టాలు జరిగిన ప్రదేశాలను సందర్శించాలి. పోరాట యోధుల ఫోటోలను, స్మారకాలను, రచనలను, ఆడియో%--%వీడియో క్లిప్పులను సేకరించాలి. అవసరమైనచోటల్లా ఖాళీలను పూరించే షూటింగులు చేయించాలి. అధునాతన టెక్నాలజీలను వాడాలి. చివరిగా అమరజ్యోతి భవనాన్ని సందర్శించినవారు చిన్న కాగితం మీద ఉండే బార్ కోడ్, క్యూఆర్ కోడ్‌ను తమ సెల్‌ఫోనుల్లో ఫోటో తీసుకుని తెలంగాణ అమరుల త్యాగాలకు సంబంధించిన విజ్ఞానాన్ని అప్పటికప్పుడే పొందేలా ఏర్పాట్లు చేయాలి. విషయ నిపుణుల సెర్చ్ కమిటీని స్టేట్ ఆర్కైవ్స్, పురావస్తు శాఖ, తెలుగు విశ్వవిద్యాలయం, సాంస్కృతిక శాఖ తదితర సంస్థల భాగస్వామ్యంతో గాని, లేదా ఏదో ఒక సంస్థ సమగ్ర పర్యవేక్షణలో గాని నియమించవచ్చు. లేదా ఒక స్వతంత్ర సెర్చ్ కమిటీని కూడా నియమించవచ్చు. ఈ ప్రయత్నం అనుకున్నట్టు జరిగితే తెలంగాణ భావి తరాలు తమ పోరాట వారసత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని తమకు తాము మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశాల ప్రజలకు కూడా ఆదర్శప్రాయంగా నిలబడగలుగుతారు.

## పోలవరం పాలికేక



అడవి తల్లి కొంగు బట్టి
అడుగు వేసి నడిచినట్టి
కాయా కష్టం తప్ప
మాయా మర్మమెరుగనట్టి
గిరిజనుడు.. ఇప్పుడు
పుట్టిన భూమికి పరజనుడు !
కన్నతల్లి వంటి ఊరు
కళ్ళముందే జల సమాధి !
తరతరాల అనుబంధం
తెగిపోతూ ఉన్నది
చేసిన త్యాగాలకు
ఇచ్చిన విలువేది?
నిరాశ్రయుల కన్నీరే
ఆ పనులకు పునాది
గిరిజనుడు ఇప్పుడు
పుట్టిన మట్టికే పరజనుడు!
ఈ కొండా కోనలకు
రాముడొచ్చినాడంటరు!
ఎంగిలి పళ్ళిచ్చిందని
శబరి కథను చెబుతుంటరు
కష్టాలు నష్టాలు
ఇక్కడనుభవిస్తుంటే
రామ జపం పాలకులు
కన్నెత్తైనా చూడరు
ఊరూరా పూసిన
మోదుగ పూలమ్మలారా!
పులులను వెంటాడిన
పూర్వపు విల్లమ్ములారా!
రేలారే రేలారే..
లేలేరే రారా రే..
పోరు జెండ పాలికేకకు
ఎరుపెక్కెను గోదారే!

**– నల్లి ధర్మారావు**


# ఎన్ని పెట్టుబడులకు, ఎన్ని ఉద్యోగాలు?




అమెరికాలో, వ్యాపారవేత్తల సదస్సులో, ప్రధాని మోదీ అన్న మాటల సారాంశం: 'భారత్‌లో పెట్టుబడులు పెట్టండి! మీకిది చాలా మంచి తరుణం! ఈ అవకాశాన్ని వదులుకోకండి!' జూన్ 25 నాటి ఆంధ్ర జ్యోతిలో వచ్చిన ఈ వార్త చూడగానే, చిన్నప్పుడు విన్న పాత కాలపు వేలం పాటలు గుర్తొచ్చాయి. 'ఆ?..., రండి బాబూ, రండి! భలే చౌక బేరం! ఆలసించిన ఆశాభంగం!' ఇలాంటి పిలుపులూ, దృశ్యాలూ, పాత సినిమాల్లో, హాస్య నటులతో ఉండేవి. చలం గారు రాసిన హాస్య నాటిక 'హరిశ్చంద్ర'లో కూడా, తన భార్యని వేలం వేసేటప్పుడు హరిశ్చంద్రుడు ఇలా అరుస్తాడు: 'ఇదిగోనండోయ్! అందరూ వినండి! నా భార్యని అమ్ముకుంటున్నాను. ...కొన్నవాళ్ళకేమీ పేచీ రాదు...కొనండి! చాలా లాభం! ఫలమధికం! పోతే రాదు. ఇంకొకళ్ళ చేతుల్లో పడిపోతుంది! ఒక్కసారి చూడండి! బూటకం కాదు!'ప్రధాని మోదీ, అమెరికా వ్యాపారస్తులకు ఇచ్చిన హామీలు ఇంకోసారి వింటారా? 'భారత్‌లో మీ వ్యాపారానికి అనువైన వాతావరణం లభిస్తుందని మీకు నా హామీ! అతి తేలికగా మీరు మీ పరిశ్రమలతో వ్యాపారం సాగించుకోండి! మా భూములూ, కరెంటూ, నీళ్ళూ, రహదారులూ, రైల్వే లైన్లూ, విమానాశ్రయాలూ, ఎన్నెన్నో సదుపాయాలు మీకు అందిస్తాం! సమర్పిస్తాం! వాటి కోసం 12 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాం.' వగైరా, వగైరా!మోదీ ఆహ్వానం మీద, గూగుల్, అమెజాన్, మైక్రాన్, ఇంకా అనేక పెద్ద పెద్ద కంపెనీల వాళ్ళు మోదీని కలిసిన తర్వాత, తమ కంపెనీలు భారతదేశంలో కొత్తగా 2 లక్షల కోట్ల పెట్టుబడులు పెడతాయని ప్రకటనలు చేసేశారు. వీటిని ప్రస్తావిస్తూ, భారతదేశపు మంత్రులు, ఉబ్బితబ్బిబ్బవుతూ, ఆ పెట్టుబడుల వల్ల దేశంలో ఎన్నో వేల ఉద్యోగాలు (ఉదా: ఒక కంపెనీ వల్ల 80 వేలూ, ఇంకో కంపెనీ వల్ల 20 వేలూ) వస్తాయని నిరుద్యోగుల్ని బుట్టలో వేసే ప్రకటనలు గుప్పించారు! కొత్త పరిశ్రమల్ని ఎవరు పెట్టినా, కొన్ని కొత్త ఉద్యోగాలు వస్తాయనేది నిజమే. అయితే, ఎన్ని లక్షల కోట్ల పెట్టుబడులు ఎన్ని లక్షల ఉద్యోగాలు ఇస్తాయి? భారత ప్రభుత్వ ప్రకటనల్లో ఉన్న నిజానిజాలేమిటో దేశంలో వున్న నిరుద్యోగులూ, ఇతర ప్రజలందరూ తెలుసుకోవాలి. మొదటి సంగతి: ఇలా కొత్తగా పెట్టుబడులు పెడతామంటున్న కంపెనీలు, ఇప్పటికే ఇక్కడ నడుపుతున్న తమ కంపెనీలలో నించి, వేలాది మంది ఉద్యోగుల్ని తీసిపారేశాయి. 'అనిశ్చిత ఆర్థిక పరిస్థితుల' వల్లా, 'అసాధారణంగా పడిపోయిన డిమాండ్ల' వల్లా అని కారణాలు ప్రకటించి! 2022లో ఎన్ని వేలమంది ఉద్యోగుల్ని తీసేశారో, 2023 చివరి నాటికి ఎన్ని వేలమందిని తీసేస్తారో, గూగుల్ లోకి వెళ్ళి వెతికితే, ఎన్నో సర్వేలు కనపడతాయి! ఒకవేపు ఉన్న ఉద్యోగాల్ని తీసివేస్తూ, కొత్తగా పెట్టుబడులు పెడతామని రావడం, వాటి వల్ల అనేక వేల కొత్త ఉద్యోగాలు వస్తాయని మంత్రులు ఊరిస్తోంటే, ఈ దేశ ప్రజలు ఏమనుకోవాలి? అబద్ధాలతో, ఆశలు కల్పించే మోసపు పద్ధతి కాదా ఇది? దాదాపు నలభై ఏళ్ళ కిందట, ప్రజా ఉద్యమాల్లో, ఒక నినాదం వినబడేది: ' సర్కార్ ఝూటా, బేపార్ ఝూటా! దోనోం మిల్కే హమ్ కో లూటా!' (ప్రభుత్వం అబద్ధాల కోరు! వ్యాపారులూ అబద్ధాల కోరులే! ఇద్దరూ కలిసి మనల్ని దోచారు!). రెండో సంగతి: వాదన కోసం అన్ని లక్షల కోట్ల పెట్టుబడులూ వస్తాయనే అనుకుందాం! వాటికి వీళ్ళు చెప్పే వేల వేల ఉద్యోగాలు వస్తాయా? దీనిని అర్థం చేసుకోవాలంటే, 'పెట్టుబడిలో భాగాలూ, వాటి సైజుల మధ్య తేడాలు' అనే విషయం తెలుసుకోవాలి. (దీన్ని మార్క్సు 'ఆర్గానిక్ కాంపోజిషన్ ఆఫ్ కాపిటల్' అంటాడు. )ఏ పెట్టుబడిదారుడైనా, ఏ కంపెనీ అయినా, పెట్టే పెట్టుబడి రెండు భాగాలుగా వుంటుంది. ఉదాహరణకి, ఏ సరుకుల పరిశ్రమనైనా, ఏ కంపెనీని అయినా తీసుకోవచ్చు. ఇక్కడ, ఒక సాఫ్ట్ వేర్ కంపెనీని తీసుకుందాం. అక్కడి ఉద్యోగులు కొన్ని రకాల సాఫ్ట్‌వేర్‌లు తయారు చెయ్యాలి. అవి, ఆ పరిశ్రమలో సరుకులు! ఒక విదేశీ కంపెనీ భారత్‌లో ఒక పరిశ్రమ పెట్టాలంటే, కొంత భూమి, దానిలో పెద్ద బిల్డింగూ, కొత్త సాఫ్ట్‌వేర్ తయారు చేయడానికి కంప్యూటర్లూ, ఇతర యంత్రాలూ, కుర్చీలూ, బల్లలూ, వగైరా చాలా వస్తువులు కావాలి. ఆ వస్తువుల్ని 'ఉత్పత్తి సాధనాలు' అంటాం. సాధనాల కోసం పెట్టిన డబ్బుకి పేరు 'స్థిర పెట్టుబడి'. 'స్థిర' అని ఎందుకు అనాలంటే, సాధనాలతో కొత్తగా తయారైన సరుకుని (సాఫ్ట్‌వేర్) అమ్మినప్పుడు, ఆ సాధనాల కోసం ఖర్చుగా ఎంత డబ్బు పెడితే, అంత డబ్బు మాత్రమే (అంత పెట్టుబడే) వెనక్కి వస్తుంది గానీ, దాని కన్నా ఎక్కువ రాదు. కాబట్టి, సాధనాల ఖర్చు 'స్థిర'. అయితే, కొత్త సరుకుని చేయాలంటే, ఉత్పత్తి సాధనాలు ఉంటే సరిపోదు కదా? ఒక కంప్యూటరు దానంతటకి అదే, కొత్త సాఫ్ట్‌వేర్ (కొత్త సరుకుని) తయారు చెయ్యదు. సాఫ్ట్‌వేర్ పని తెలిసిన శ్రామికులు ఆ సాధనాన్ని ఉపయోగించి కొత్త సాఫ్ట్‌వేర్‌ని తయారు చేస్తారు. ఆ శ్రామికులకు ఇచ్చే జీతాల కోసం పెట్టే డబ్బు 'అస్థిర పెట్టుబడి' అవుతుంది. దీన్ని 'అస్థిర' అని ఎందుకంటామంటే, ఏ శ్రామికులు చేసే శ్రమ విలువ అయినా, వారు తీసుకున్న జీతాల విలువకన్నా ఎక్కువ విలువగా వుంటుంది. అంటే, శ్రామికుల జీతాల మీద పెట్టిన డబ్బు విలువ కన్నా ఎక్కువ శ్రమ విలువ (అదనపు విలువ) ఆ పరిశ్రమలో యజమానులకు అందుతుంది. ఏ యజమాని అయినా, స్థిర పెట్టుబడి ఎక్కువ పెట్టి, అస్థిర పెట్టుబడిని తక్కువ పెడతాడు. దాని వల్ల అతనికి ఎక్కువ అదనపు విలువ వస్తుంది. ఉదాహరణకి, ఒక యజమాని 100 పెట్టుబడి పెట్టాడు –అనుకుందాం. (100 అంటే, లక్షలు కావచ్చు, కోట్లు కావచ్చు) ఆ 100లో సాధనాల మీద పెట్టినది 80. ఉద్యోగుల మీద పెట్టినది 20 అనుకుందాం. కొత్తగా తయారైన సాఫ్ట్‌వేర్ అమ్మగా 120 వస్తే, పెట్టుబడి కన్నా 20 ఎక్కువ వచ్చింది. అదనంగా వచ్చిన ఆ 20కి కారణం ఎవరు? ప్రాణం లేని సాధనాలు కాదు. గతంలో వేరే శ్రామికులు చేసిన ఆ సాధనాలను ఉపయోగిస్తూ, ప్రాణం వున్న శ్రామికులు చేసే శ్రమ వల్లే ఏ విలువ అయినా. అంటే, యజమాని శ్రామికులకు 20 జీతంగా ఇచ్చి, 40 డబ్బు పొందాడంటే అర్థం, శ్రామికుల శ్రమ విలువలోనించి 100 శాతాన్ని ఉచితంగా స్వంతం చేసుకున్నాడన్న మాట!ఇప్పుడు, గూగుల్ వాళ్ళు గుజరాత్‌లో 1000 కోట్లు పెడతామంటున్నారు. మన ఉదాహరణ ప్రకారం, 600 కోట్లు సాధనాల మీద పెడతారు, 400 కోట్లు ఉద్యోగుల జీతాల మీద పెడతారు.

ఆ సాఫ్ట్‌వేర్‌ని అమ్మితే, 1400 కోట్లు రావాలి. అంటే, 400 కోట్లని జీతాలుగా తీసుకున్న ఉద్యోగుల అదనపు శ్రమ వల్ల, ఇంకో 400 కోట్ల విలువ గల డబ్బు యజమానులకు అదనంగా వస్తుందన్న మాట. తేలేదేమిటంటే, యజమాని, సాధనాల మీద 80 శాతం పెడితే, శ్రామికుల జీతాల మీద 20 శాతం మాత్రమే పెడుతున్నాడన్న మాట! భారత ప్రజలకు మంత్రులు చెప్పే ఎన్నెన్నో ఉద్యోగాల లెక్కలు అబద్ధమనీ, గారడీ లెక్కలేననీ గ్రహించాలి. ఇంకో విషయం: 'పెట్టుబడి ఎంత వేగంగా పెరిగితే, కార్మికుల మధ్య 'పోటీ' పోలికే లేనంత వేగంగా పెరుగుతుంది. అనగా, అంత ఎక్కువగా కార్మికవర్గపు ఉద్యోగావకాశాలూ, జీవనాధారాలూ, ఆ నిష్పత్తిలో తగ్గిపోతాయి..

# అల్లూరి మృతిలో జవాబు లేని ప్రశ్నలెన్నో!



విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకల ముగింపు కార్యక్రమం జూలై 4న జరుగుతోంది. హైదరాబాద్‌లో జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేస్తున్నారు. కేవలం 27 సంవత్సరాలు జీవించి బ్రిటిష్ వారిని ముప్పుతిప్పలు పెట్టిన అల్లూరి పితూరీని అణచివేయడానికి ఆనాటి ప్రభుత్వం అక్షరాల 40 లక్షలు వ్యయం చేసింది. 1924 మే 7వ తేదీన బ్రిటిష్ వారు ఆయనను చెట్టుకు కట్టి కాల్చివేసారన్న విషయం అప్పట్లో పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి. అయితే అప్పటి నుంచి జవాబు లేని ప్రశ్నలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ ప్రభుత్వం 1924లో ప్రచురించిన మద్రాసు ప్రెసిడెన్సీ నివేదికలో తమను చూసి పారిపోతుండగా అల్లూరిని కాల్చివేశామని ప్రకటించింది. అది వాస్తవం కాదని తెలిసినప్పటికీ, బ్రిటిష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, క్షమాపణ కోరడం మన ప్రభుత్వాలు చేయలేదు. మే 7వ తేదీన బ్రిటిష్‌వారికి పట్టుబడితే మే 16 వరకు అల్లూరి చనిపోయిన విషయం ప్రకటించలేదు. తర్వాత ప్రచురించిన నివేదికల్లో, తాము పట్టుకున్నాక కాలకృత్యాలు తీర్చుకుంటానంటే కట్లు విప్పామని, ఆ సమయంలో పారిపోతుండగా కాల్చినట్లు నివేదికలో ఉంది. పారిపోతుండగా కాలిస్తే కాలి పిక్కలపై గుళ్లు తగలాలి కాని, గుండెలపై ఎందుకు కాల్చారన్న ప్రశ్నకు సమాధానం లేదు. తప్పించుకోవడం పోలీసుల వైఫల్యం వల్ల జరుగుతుంది, మరి వారిపై ఏం చర్యలు తీసుకున్నారు? అల్లూరిని కాల్చినందుకు ఆనాటి పోలీసులకు 8 మందికి కింగ్స్ మెడల్స్, ఒకరికి బహుదూర్ ఖాన్‌సాహెబ్ బిరుదు, ఇద్దరికి రావుసాహెబ్ బిరుదు ఎందుకు ప్రదానం చేశారు? అల్లూరి మృతదేహానికి పోస్టుమార్టం చేయలేదా? చేసినా బ్రిటిష్ వారు బయట పెట్టలేదా?. రాజమండ్రి నుంచి వెలువడిన కాంగ్రెస్ అనే పత్రికలో జూలై 16 1926లో మద్దూరి అన్నపూర్ణయ్య అనే అల్లూరి సహాధ్యాయి, బ్రిటిష్‌వారు చంపింది అల్లూరిని కాదని అంటూ అల్లూరి అసలు ఫొటోను, బ్రిటిష్‌వారు విడుదల చేసిన అల్లూరి మృతదేహం ఫొటోను పక్కపక్కన ప్రచురించారు. అల్లూరిని కాల్చి వేశామని ప్రకటించిన బ్రిటిష్‌వారు, అతని శరీరానికి ఎన్ని గాయాలయ్యాయో ఎందుకు వెల్లడించలేదని 1924 ఆగస్టులో శారద పత్రిక ప్రశ్నల వర్షం కురిపించింది. 1928 జూన్‌లో వెలువడిన ఆంధ్రభారతి పత్రికలో భోగరాజు పట్టాభి సీతారామయ్య కూడా అల్లూరి మృతిపై అనేక అనుమానాలను వ్యక్తం చేశారు. 1984లో వెలువడిన కృష్ణా జిల్లా స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర అనే పుస్తకంలో అల్లూరిని హతమార్చిన అస్సాం పోలీసు దళంలో పనిచేసిన ఆళ్వారునాయుడు చెప్పినట్లుగా ఒక కథనం ఉంది. అల్లూరి కొండ దిగుతుండగా తాము చూసి వెంబడిస్తే ఆయన కిందపడిపోయాడని, మంచానికి కట్టి తీసుకు వస్తుండగా మంప గ్రామస్తులు అల్లూరిని గుర్తించారని అతను పేర్కొన్నాడు. మంచంతో చింతలపూడి తీసుకువెళుతుండగా కొయ్యూరు సమీపంలో మేజరు గుడాల్ ఎదురై, అల్లూరిని తన ఆధీనంలోకి తీసుకున్నాడని ఇందులో పేర్కొన్నారు. పదిమంది పోలీసులతో అడవిలోకి తీసుకువెళ్లి కళ్లకుగంతలు కట్టి, చెట్టుకు కట్టి వేశారని, గుడాల్ రుమాలు ఊపగా, నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారని, అల్లూరి చనిపోయాడని పేర్కొన్నారు. ఇక, అసలు అల్లూరి చనిపోలేదని అతని బదులు అతని ఆకారంలో ఉన్న వ్యక్తిని బ్రిటిష్ వారు చంపారన్న ప్రచారం కూడా ఆ కాలంలో బాగా ఉండేది. పేరంటాల సాధువు, బెండపూడి స్వామి వంటి వారు అల్లూరేనని చాలామంది నమ్మేవారు. బెండపూడి స్వామి చనిపోయిన తర్వాత ఆయన దంతాలు, తల వెంట్రుకల్ని సేకరించిన డా. హన్మంతు అల్లూరి వారసుల డిఎన్ఎతో వీటిని సరిచూడాలని అనేక డిమాండ్లు చేసినా ఎవరూ పట్టించుకోలేదు. సుభాష్ చంద్రబోస్ మృతి విషయంలో కమిషన్ ఏ విధంగా వేశారో అల్లూరి మృతిపైన కూడా ఒక కమిషన్ వేస్తే వాస్తవ విషయాలు వెలుగులోకి వస్తాయి. మద్రాసు, హైద్రాబాద్, లండన్‌లలో ఆనాటి నివేదికలను సంపాదించాలి. పారిపోతుండగా కాల్చి వేసామన్న తప్పుడు నివేదికను ప్రచురించిన బ్రిటిష్‌వారితో తెలుగుజాతికి క్షమాపణ చెప్పిస్తే అల్లూరికి అంతకన్నా ఘననివాళి మరొకటి ఉండదు. గిరిజనుల కోసం ఎన్నో పోరాటాలు చేసి, వారిని బ్రిటిష్ వారు నానా హింసలు పెడుతున్నారని తాను ఎంతో ప్రేమించే గిరిజనులు బాధలు పడకూడదని వారి కోసం స్వచ్ఛందంగా లొంగిపోయి, బ్రిటిష్‌వారి తూటాలకు బలి అయిపోయిన అల్లూరి విషయంలో తప్పుడు కథనాలు ఖండించాలి.

## 12వ 'పి ఆర్ సి' కైనా శాస్త్రీయ భద్రత , చట్టబద్ధత కల్పించండి.. జేపీసీ సెక్రెటరీ జనరల్ జి. హృదయ రాజు.




మచిలీపట్నం జూలై 2 : ప్రజాపాలన : 12వ పిఆర్సి కైనా కనీసం శాస్త్రీయ భద్రత,చట్టబద్ధత కల్పించాలని ఏపీటిఎఫ్( 1938) రాష్ట్ర అధ్యక్షులు, జేఏసీ సెక్రటరీ జనరల్ హృదయ రాజు అన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగ , సమస్యల పరిష్కారానికై కృష్ణాజిల్లా , ఫ్యాప్టో ఆధ్వర్యంలో స్థానిక వలందపాలెం లో జి కన్వెన్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హృదయ రాజు మాట్లాడుతూ, 11వ పి ఆర్ సి కి సంబంధించి ఆశుతోష్ మిశ్రా కమిటీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో లోతుగా పరిశీలించి అధ్యయనం చేసి నివేదికలు సమర్పిస్తే సదరు పిఆర్సి నివేదికల ప్రకారం జీతభత్యాలలో పెంపుదల చేయలేదని , చాలా వ్యత్యాసాలు ఉన్నాయని అన్నారు. కనీసం 12వ పిఆర్సి అయినా శాస్త్రీయబద్ధంగా, చట్టబద్ధంగా , ఉండాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు , సమాజానికి వైరం తీసుకు వస్తున్నారని అన్నారు. ఉద్యోగులకు జీతభత్యాలు పెరిగాయి అని సాకుగా చూపిస్తున్నారని, ఒకేసారి గంప గుత్తంగా 5 డి.ఏ.లు ఇచ్చి జీతభత్యాలు పెరిగాయి అనడం విడ్డూరంగా ఉందన్నారు. 2019 ఎన్నికలకు ముందు ప్రతి జనవరిలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేస్తామని అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. సకాలంలో డిఏలు మెరుగైన పిఆర్సిలు ఇస్తామని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఉద్యోగ ఉపాధ్యాయులతో స్నేహపూరకంగా ఉంటామని ఎన్నో హామీలు ఇచ్చిన ఈ ప్రభుత్వం రాష్ట్రం లో అధికారంలోకి వచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయినా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరలేదన్నారు. వెనకడుగులు వేసిన ప్రభుత్వం: 11వ పి .ఆర్. సి . విషయంలో జగన్ ప్రభుత్వం వెనకడుగులు వేసింది అని ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ సాయి శ్రీనివాస్ అన్నారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్సులు కే ఏ ఉమామహేశ్వరరావు ,ఎస్పీ మనోహర్ కుమార్, కృష్ణా జిల్లా అధ్యక్షులు కనకారావు , జిల్లా ప్రధాన కార్యదర్శి జే. లెనిన్ బాబు కృష్ణాజిల్లా చైర్మన్ లంకేష్ బాబు, ఎన్టీఆర్ జిల్లా యు.టి.ఎఫ్. అధ్యక్షులు కే. శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి అలవాల సుందరయ్య, నడకదుటి రామబ్రహ్మం కొమ్ము ప్రసాద్ , చెండిక వేణుగోపాలరావు, పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## ఎల్ టి పి ఇంజనీర్లకి నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయి

**ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 2 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ రోడ్ లోని వివిర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఎల్టిపిల రాష్ట్రస్థాయి యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయి..ఎల్టిపి ఇంజనీర్లకి నా వంతు పూర్తి సహాయ సహకారాలు భవిష్యత్తులో కూడా ఉంటాయి అని ఈ సందర్భంగా తెలిపారు ఎల్టిపిల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారులిఇదివరకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్ వద్దకు మరియు మున్సిపల్ శాఖ మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ వద్దకు ఎల్టిపిలలి లిసమస్యలను తెలపటానికి రాష్ట్ర నాయకులను తీసుకువెళ్లి తన వంతు కృషి చేశాననిచెప్పారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మరియు సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు.గుంటూరు ఎల్టిపి ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అయినటువంటి కొమ్మసాని కమలాకర రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు చేపూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్టిపిల వెల్ఫేర్ కోసం అసోసియేషన్ కార్యవర్గం అందరూ కృషి చేస్తున్నామని ఇంకా సాధించుకోవాల్సిన సమస్యలు ఎన్నో ఉన్నాయని వాటికి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో చైర్మన్ పేర్ల మురళీకృష్ణ రాష్ట్ర అధ్యక్షులు చేపూరు శ్రీనివాస్ కుమార్, జనరల్ సెక్రెటరీ కే విజయ్ కృష్ణ,,ట్రెజరర్ దేవేంద్రనాథ్ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్మసాని కమలాకర రెడ్డి మరియు ఈసీ మెంబర్లు వైస్ ప్రెసిడెంట్లు, జాయింట్ సెక్రటరీలు, జిల్లా ప్రెసిడెంట్లు, సెక్రటరీలు మరియు ఎల్ టి పి సభ్యులు రాష్ట్ర మొత్తం నలుమూల నుండి వచ్చి పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈసీ మెంబర్స్ కి సభ్యులకి ముఖ్య అతిధులకి ఘనంగా సన్మానించారు.

## సీనియర్ సిటీజన్స్ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి




చీరాల,జూలై 02, ప్రజాపాలన : సీనియర్ సిటీజన్స్ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, మోకాలు నొప్పి, నడుము నొప్పులతో బాధ పడుతున్న ట్లైతే, ఏ మాత్రం అశ్రద్ధ చేయ కుండా ప్రాధమిక దశలోనే, వైద్యుల్ని సంప్రదించాలని,పెద్ద వయసు వారు, కాల్షియం ఎక్కువ ఉండే పదార్థాలు ఆహారంగా తీసుకోవాలని, ప్రతిరోజు అరగంట వాకింగ్ లేదా ధ్యానం చేయాలని, తేలికగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసు కోవాలని, ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య పొందురి సూచించారు.ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చీరాల శాఖ ఆధ్వర్యంలో, సింహాద్రి యలమందారెడ్డి అధ్యక్షతన, చీరాల ప్రాంతీయ కార్యాలయం నందు, ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య పొందురి, డాక్టర్ తాడివలస దేవరాజు పాల్గొని సలహాలు, సూచనలు అందించారు.శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ యం డి.డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్స్ కు వైద్యపరంగా, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ తరఫున ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని,ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడానికి,సిద్ధంగా ఉన్నామని తెలిపారు.కార్యక్రమంలో కట్టా రాజ్ వినయ్‌కుమార్, రామారావు, ఊటుకూరి వెంకటేశ్వర్లు, మేడా వెంకటరావు,దశరథరామయ్య, శివాంజనేయప్రసాద్, గట్టు సామ్రాజ్యం, జయరామరెడ్డి, అల్లూరయ్య, రామకృష్ణశర్మ, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా రోటరీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం




చీరాల,జూలై 02, ప్రజాపాలన : చీరాల రోటరీ కమ్యూనిటీ హాలులో, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల 2023-24 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తాళ్ళ రాజశేఖరరెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ప్రెసి డెంట్‌గా మామిడాల శ్రీనివాసరావు, సెక్రటరీగా చీరాల కృష్ణమూర్తి, ట్రజరర్‌గా పోలుదాసు రామకృష్ణ, 35 మంది డైరెక్టర్స్ చేత ,ప్రమాణ స్వీకారం చేయించారు.వారు మాట్లాడుతూ, కోటి యిరవై ఒక్క లక్షలు ఖర్చు పెట్టి, ఈ సంవత్సరం 4,300 సైకిళ్లు, 2800 కుట్టు మిషన్లు యిచ్చి,90 లక్షల ఖర్చుతో, డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. నరసరావుపేటలో 70 లక్షల రూపాయలతో రోటరీ గడియా రస్తంభం నిర్మించామని తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ, రోటరీ క్లబ్ సహాయంతో, లక్ష మొక్కలు నాటి, గడియార స్తంభం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు డా.ఐ.బాబూరావు, అసిస్టెంట్ గవర్నర్ దోగుపర్తి వెంకట సురేష్ (డి.వి.సురేష్), ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు సుభాషిణి, లలిత కుమారి, పార్వతి,మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణ మూర్తి, పోలుదాసు రామకృష్ణ, పి.వి.తులసీ, బి. హేమంత్ కుమార్,గుర్రం రాఘవరావు, పొద మురళీ, కరణం శ్రీనివాస బాబు, వలివేటి మురళీకృష్ణ, రోటరీ, ఇన్నర్ వీల్, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీ అరాచకాలను తిప్పి కొడితేనే రాష్ట్ర అభివృద్ధి, యువతకు భవిత



మచిలీపట్నం జూలై 02 : ప్రజాపాలన: మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో ఓటర్ జాబితాలోని అవకతవకలపై సమీక్ష సమావేశం నిర్వహించిన కొల్లు రవీంద్ర గారు మాట్లాడుతూజగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి రావడానికి అన్ని అడ్డదారులు తొక్కుతున్నారు. ఇప్పటివరకు, భయపెట్టారు, కేసులు పెట్టారు, ఆస్తులు దోచుకున్నారు, హత్యలు చేశారు.. అయినప్పటికీ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎక్కడ వారికి తలోగ్గలేదు, ఇంకా కసితో వారి దుర్మార్గాలను ఎదుర్కొన్నారు.జగన్మోహన్ రెడ్డికి ఏంచేయాలో తోచక ఇంకా ఓటమి తప్పదని తెలిసి ఓట్ల తొలగింపుకు పాల్పడుతున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులవి, కార్యకర్తల, సానుభూతి పరుల ఓట్లు తొలగించడం, ఒకచోటునుండి మరో చోటికి మార్చడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారు. అధికారులు కూడా వారికి సహకరిస్తున్నారు. ఈ కుట్రలను తెలుగుదేశం పార్టీ దీటుగా ఎదుర్కోవాలి, వైసీపీ అరాచకాలను, కుట్రలను దీటుగా ఎదుర్కొని జగన్ కు దీటుగా సమాధానం చెప్పాలి, రాష్ట్రం నుండి తరమి కొట్టాలి అని పిలుపు నిచ్చారు.దీంతోపాటు మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోను తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజల లోకి విస్తృతంగా తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనపై ఉన్నదని గుర్తు చేశాడు...చంద్రబాబు నాయుడు తెచ్చిన 100 పైగా సంక్షేమ పథకాలు రద్దు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిగ్గు లేకుండా పేదల పెన్నిధి అని చెప్పు కుంటున్నాడు...ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పెన్నిధి కాదు పేదల ద్రోహి, అన్నా క్యాంటీన్ ద్వారా పేదల ఆకలి తీర్చిన చంద్రబాబు పేదల పెన్నిధి అన్నారు.అన్నా క్యాంటీన్లు రద్దుచేసి పేదల పొట్ట కొట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉచిత ఇసుక రద్దుచేసి ఇసుక దోపిడీ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిటిడ్కో గృహాలు ఇవ్వకుండా పేదలను వేధించిన జగన్మోహన్ రెడ్డిచంద్రబాబు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆ కార్పొరేషన్ల ద్వారా అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందేటట్లు చేస్తే, జగన్మోహన్ రెడ్డి కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి శునకానందం పొందుతున్నాడు.రివర్స్ పాలనతో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశారుకమీషన్ల కోసం పరిశ్రమలు, పెట్టుబడులు తరిమేసి యువతకు ఉపాధి లేకుండా చేసిన ద్రోహి జగన్ మోహన్ రెడ్డి.. నిజమైన పేదల పెన్నిధి చంద్రన్న, అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, కార్యదర్శి పిప్పల్లా కాంతా రావు, మాజీ ఫ్లోర్ లీడర్ పళ్ళపాటి సుబ్రమణ్యం, తలారి రాంబాబు, పుప్పాల ప్రసాద్, వంకా వెంకటేశ్వర రావు, కార్పొరేటర్లు రాళ్ల కొట్టు రాము, సుధాకర్, అనితా, అన్నం ఆనంద్, మాజీ కౌన్సిలర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**టిడిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి యం.యం.కొండయ్య**



వేటపాలెం, జూలై 02, ప్రజాపాలన : రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమని, టిడిపి చీరాల నియో జకవర్గ ఇన్చార్జి యం.యం. కొండయ్య అన్నారు.భవిష్యత్తుకు భరోసా, రాష్ట్ర అభివృద్ధికి గ్యారెంటీ అనే నమ్మకాన్ని కల్పిస్తూ, తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు పరిచే పథకాలను, ప్రజలకు వివరిస్తూ, చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం మండలం పందిళ్ళపల్లి పంచాయతీ పరిధిలో, టిడిపి ఇంచార్జి కొండయ్య, భవిష్యత్తుకు భరోసా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జి కొండయ్య మాట్లాడుతూ, వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని విమర్శించారు. రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందాలంటే, టిడిపి అధినేత చంద్ర బాబు ముఖ్య మంత్రిగా రావాలన్నారు. గ్రామంలోని, ఎల్లమ్మ గుడి బజారు, శివాలయం వీధి, పంచాయతీ సెంటర్, చాకలి బజారు వీధుల్లో, ఇంటింటికి మ్యానిఫెస్టోలో పొందుపరచే పథకాల వివరాలు ఉన్న కరపత్రాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, బొగ్గుల పార్థసారథి, పేరిశెట్ల బాలచంద్ర గంజి పురుషోత్తం, జాగాబత్తుని పోతురాజు, గుత్తి ప్రసాద్, జంగిలి ఏడుకొండలు, కౌతరపు జనార్దన్‌రావు, గుత్తి లింగమూర్తి, శిఖాకొల్లి సత్యనారాయణ,యర్రా శివనాగమల్లేశ్వరి, బండారు మల్లికార్జున, కోణంకి శ్రీనివాసరావు, దంతం సురేష్ బాబు, నాసిక మల్లేశ్వరరావు, బండారు సుబ్బారావు, గుత్తి వీరబ్రహ్మం, గుత్తి కోటి వీరయ్య ఏరాసు బసవేశ్వర రావు, షేక్ లాల్ అహ్మద్, మాచర్ల పూర్ణచంద్రరావు, నిడుబ్రోలు శ్రీనివాసరావు, కీర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు తరాలుగా వైద్య సేవలు అందించటం ప్రశంసనీయం: పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు



వేటపాలెం, జూలై 02, ప్రజాపాలన : ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా, వంశపారంపర్యంగా ఆరు తరాలనుండి, నిస్వార్థంగా వైద్య సేవలు అందించడం ప్రశంసనీయమని, అటువంటి వంశానికి చెందిన వైద్యులు డాక్టర్ బదరీని సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానని, పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు ఆనందం వ్యక్తం చేశారు. పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో, డాక్టర్స్ డే సందర్భంగా, వేటపాలెం గ్రామంలో, ఐదు తరాలుగా వైద్య వృత్తిలో సేవలందిస్తున్న బట్ట వంశస్తులలో ఐదో తరం వారు, ప్రముఖ ఆయుర్వేద ఎండి, పంచ కర్మ నిపుణులు, పట్టభద్రుల సంఘం సభ్యులైన డాక్టర్.బట్ట బదరీనాథ్‌ని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షు లు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, ఆయుర్వేదంలో వంశపారంపర్యంగా, వైద్య వృత్తిలో సేవలందిస్తున్న డాక్టర్ బదరీని సత్కరించుట చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా వీరు, వీరి కుమారుడు కూడా అలోపతి సర్జన్‌గా వృత్తిలోకి అడుగిడుతున్నారని, అంటే ఆరో తరం కూడా వంశపారంపర్యంగా, వైద్య వృత్తిలో రాణించటం చాలా సంతోషంగా ఉందన్నా రు. కార్యక్రమంలో సంఘ సహాయ కార్యదర్శి చుండూరు నాగాంజనేయులు, రావి మస్తాన్ రెడ్డి, ప్రముఖ సామాజిక సేవకులు దుగ్గి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయమే బహుజనులకు విముక్తి మార్గం



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన న్యూస్: పాకాల అంబేద్కర్ భవన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం. పరిరక్షణ. అనే అంశంపై అధ్యక్షులు %జ%. ఆనందయ్య గారు మాట్లాడుతూ ఈ దేశంలో భారత రాజ్యాంగమే పేదలకు విముక్తి మార్గం చూపుతుందని అన్నారు పాలకులు రాజ్యాంగంలోని మౌలిక అంశాలు అమలు చేస్తే బహుజనులను అభివృద్ధి చేసినట్లు అని తెలిపారు స్వేచ్ఛ సమానత్వం సోదరుభవంతో. ప్రజలు ప్రజాస్వామ్యం. విలువలతో జీవించినప్పుడే సమానత్వం వస్తుందని అన్నారు. కార్పొరేట్ సంస్థల్లోనూ. ప్రైవేట్ సంస్థలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని... రాజ్యాంగం అనుమతితోనే పై సంస్థలకు ప్రభుత్వం పలు రాయితీలు అమలు చేస్తున్నారు కాబట్టి తప్పనిసరి రిజర్వేషన్లు అమలు చేయాలని వారు కోరారు .భూమిని జాతీయం చేయడం వ్యవసాయం చేసేవారికి భూమి పంచడం . విద్యావంతుల కు. ఉద్యోగంలో. ఉపాధి కన్పించడం. జాతీయ వనరులను జాయితీయం చేయాలని వారు కోరరు.... ఈ కార్యక్రమంలో భవన కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ అంటే ఒక నమ్మకం... ఒక డిసిప్లిన్

**పేద విద్యార్థులను సైతం ఇంజనీర్లుగా చేసిన ఘనత తిరుమలకే దక్కింది**

**పలనాడు ప్రజలకు ఒక వరం... తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ**

**2023లో 603 ప్లేస్మెంట్స్ సంపాదించిన కాలేజీ తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్**

**తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ రావెళ్ల సత్యనారాయణ, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు , నల్లబోతుల వెంకటరావు**





పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 2 ( ప్రజా పాలన ప్రతినిధి): పేద విద్యార్థులకు మధ్యతరగతి విద్యార్థి కుటుంబాలకు రైతు పిల్లలకు తక్కువ ఫీజులో మంచి చదువులు మంచి ఉద్యోగాలు అందిస్తున్న ఏకైక కాలేజీ తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్ అని తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ రావెళ్ల సత్యనారాయణ వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నల్లబోతు వెంకటరావు కళాశాల ప్రిన్సిపాల్ వైవి నారాయణ తెలిపారు ఆదివారం జొన్నలగడ్డలోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సెక్రెటరీ రావెళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ తిరుమల ఇంజనీరింగ్ కళ కళాశాలకు NAACA మరియు NBA, అటానమస్ ,వచ్చినందుకు సంతోషంగా ఉందని తెలిపారు .కళాశాలలో ప్రతి సంవత్సరం ఎంతోమంది విద్యార్థులు మంచి మంచి కంపెనీలలో మంచి మంచి శాలరీలతో ఉద్యోగాలు సంపాదించుకుంటారని తెలిపారు. మొన్న జరిగిన క్యాంపస్ సెలక్షన్లలో కాకినాడలో 260 ఇంజనీరింగ్ కళాశాలలో నరసరావుపేట తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని విజయశ్రీ కి ఫస్ట్ ర్యాంకు వచ్చిందని గోల్డ్ మెడల్ సాధించిందని గర్వంగా చెప్పుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా రెండు గోల్డ్ మెడల్స్ వచ్చినట్లు తెలిపారు .2008లో స్థాపించిన తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ ఎక్కడ ఒడిదుడుకు లేకుండా ప్రతి సంవత్సరం విద్యార్థులకు కోటి రూపాయల ఖర్చుతో క్యాంపస్ ఎంట్రీస్ కోసం క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నల్ల బోతు వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగాలు సంపాదించడమే ముఖ్య ఉద్దేశంతో ఈ కాలేజీని నడుపుతున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులను సైతం ఇంజనీర్లుగా తీర్చిదిద్ది వాళ్లకు కుటుంబానికి మంచి భవిష్యత్తును ఇస్తున్నట్టు తెలిపారు. ఎన్ని కంపెనీలు ఎన్ని కాలేజీలలో క్యాంపస్ సెలక్షన్ పెట్టిన మొదటి స్థానం క్యాంపస్ ఇంటర్వ్యూలో తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ ప్రథమ స్థానమని అన్నారు .ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అతిపెద్ద ఇంజనీరింగ్ కళాశాలలకు పోటీగా తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ గా నడుపుతున్నట్లు తెలిపారు. తిరుమల అంటే ఒక నమ్మకం ఒక డిసిప్లిన్ అని అన్నారు. 350 మంది విద్యార్థులకు గాను ఆరు 603 ఉద్యోగాలు రావడం కాలేజీ విద్యార్థుల గొప్పతనం అని అన్నారు. డబ్బు ప్రాధాన్యత కాకుండా కేవలం మంచి పేరు కోసమే తిరుమల ఇంజనీరింగ్ కాలేజీని స్థాపించామని తెలిపారు. క్యాంపస్ ఉద్యోగాలలో 100% ఉద్యోగాలు వస్తున్నది తిరుమల కాలేజీకి అన్నారు. రూరల్ పరిధిలో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీ ఈరోజు రాష్ట్రస్థాయి కాలేజీలకు పోటీ పడుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వై వి నారాయణ మాట్లాడుతూ కళాశాలకు ECE,EEE,CS కోర్సులను ఎంతోమంది విద్యార్థులు చదువుకొని మంచి ఉద్యోగాలు సంపాదించారని తెలిపారు. 2008 నుండి ఇప్పటివరకు ఎంతోమంది విద్య విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత చదువులను చదివించి మంచి ఉద్యోగాలు సంపాదించామని తెలిపారు డబ్బు ఆశించి చదువు చెప్పటం లేదని ప్రతిరోజు కాలేజీలో 8. 30 నిమిషాలకు వందేమాతరం తో ప్రారంభం అయ్యి నాలుగు గంటల ఇరవై అయిదు నిమిషాలకు జనగణమనతో ఎండ్ అవుతుందని తెలిపారు. కాలేజీ ఆవరణంలో ఏ విద్యార్థి సెల్ ఫోన్లు గాని బైకులు గాని లేకుండా క్రమశిక్షణతో కాలేజీ నడుపుతున్నట్లు తెలిపారు. అటానమస్ వచ్చిందంటే కాలేజీ నిర్వహించే తీరును బట్టి వచ్చిందని అన్నారు. ఈ కాలేజీ యూనివర్సిటీ లాగా తీసుకురావాలని ప్రయత్నం లో ఉన్నామని తెలిపారు. ఏ విద్యార్థి అయినా కష్టపడి చదువుకుంటే మంచి భవిష్యత్తు వస్తుందని తెలిపారు .తిరుమల ఇంజనీరింగ్ కళాశాల అంటే ఒక బ్రాండ్ అని రాష్ట్రంలో ప్రతి కంపెనీలో తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు ఉద్యోగాలు చేస్తున్నారని ఈ విషయం చెప్పడం గర్వంగా ఫీల్ అవుతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఇంకా కాలేజీని డెవలప్మెంట్ చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఇంజనీరింగ్ కళాశాలగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కాలేజీ యాజమాన్యం రావెళ్ల సత్యనారాయణ, బొల్లా బ్రహ్మనాయుడు కు ,నల్లబోతుల వెంకట్రావుకు, బ్రహ్మానందం కి, నాగేశ్వరావుకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

# నెల్లూరు అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ

నెల్లూరు, జూలై 2:ఆంధ్రప్రదేశ్లో ఎన్నికలకు చాలా నెలల సమయం ఉంది.. అయినప్పటికీ.. ప్రాధాన పార్టీలు తగ్గేదేలే అంటూ.. ఇప్పటినుంచే సన్నాహాలు ప్రారంభించాయి. ఓ వైపు అధికార పార్టీ వైసీపీ, మరోవైపు టీడీపీ, జనసేన ఇప్పటినుంచే ప్రజలకు చేరువయ్యేందుకు వెళ్తున్నాయి. ఈ క్రమంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలు.. నెల్లూరు రాజకీయాలను మరింత హీటెక్కించింది. నెల్లూరు సిటీలో పోటీకి మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ సవాళ్లు.. ఎమ్మెల్యే ఆనం రాంనారాయణ ప్రతిసవాళ్లు.. ఇలా వారం నుంచి రాజకీయాలు మరింత వేడెక్కాయి. వీరిద్దరి హాట్ కామెంట్ల మధ్య టీడీపీ అధిష్టానం అభ్యర్థిని ప్రకటించింది. నెల్లురు సిటీ నుంచి పొంగూరు నారాయణ పోటీ చేస్తారని తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. గత ఎన్నికల్లోనూ అనిల్ కుమార్ ? నారాయణ పోటీపడ్డారు. ఈ పోటీలో అనిల్ గెలుపొందారు. ఈసారి.. అంటే 2024 ఎన్నికల్లో కూడా ఈ ఇద్దరి మధ్యే హోరాహోరీ పోటీ ఖాయంగా కనిపిస్తోంది. ఈ మధ్యే నెల్లూరు సిటీ నుంచి ఆనం రాంనారాయణ పోటీ చేయాలని అనిల్ కుమార్ సవాల్ విసిరారు. ఈ కామెంట్లపై స్పందించిన ఆనం.. అధిష్టానం ఆదేశిస్తే ఎక్కడినుంచైన పోటీకి రెడీ అంటూ అనిల్ కు కౌంటర్ ఇచ్చారు. మరో వైపు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సీపీలో అసమ్మతి చెలరేగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో దీన్ని సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది తెలుగుదేశం పార్టీ. వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీకి గట్టి పోటీ ఇచ్చేలా కసరత్తు సాగిస్తోంది. నియోజకవర్గాల ఇన్ఛార్జీల నియామకాలపై దృష్టి సారించింది. కీలకమైన నెల్లూరు సిటీ నియోజకవర్గానికి తాజాగా ఇన్ఛార్జీని నియమించింది. మాజీ మంత్రి పొంగూరు నారాయణకు నెల్లూరు సిటీ ఇన్ఛార్జ్ బాధ్యతలను అప్పగించింది టీడీపీ. ఈ మేరకు పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటన విడుదల చేశారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు నెల్లూరు సిటీ ఇన్ఛార్జిగా నారాయణను నియమిస్తున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్.. ప్రాతినిధ్యాన్ని వహిస్తోన్నారు. 2014, 2019 ఎన్నికల్లో ఆయన ఈ స్థానం నుంచి ఘన విజయాలను సాధించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి శ్రీధర కృష్ణారెడ్డిని సుమారు 19 వేలకు పైగా ఓట్ల తేడాతో మట్టికరిపించారు. 2019లో పొంగూరు నారాయణపై 1,988 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఏపీకి మరో తీపి కబురు చెప్పిన కేంద్రం- 19 రాష్ట్రాలకు నిధులు 2019 ఎన్నికల్లో ఓడిపోయిన నారాయణకే మరోసారి అవకాశాన్ని ఇచ్చింది తెలుగుదేశం పార్టీ. ప్రత్యక్ష ఎన్నికల్లో మొదటిసారి పోటీ చేసినప్పటికీ.. అనిల్ కుమార్ యాదవ్కు గట్టి పోటీ ఇచ్చిన నేపథ్యంలో టీడీపీ మరోసారి నారాయణనే నమ్ముకుంది. ఈ నియోజకవర్గంలో వై?ఎస్ఆర్సీపీకి గట్టి పోటీ ఇచ్చే నాయకుడు మరొకరు లేకపోవడం, ఆర్థికంగా బలవంతుడు కావడం వల్ల నారాయణకే అవకాశం ఇచ్చింది. నిజానికి- ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని వైఎస్ఆర్సీపీ రెబెల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి భావిస్తోన్నారు. 1983లో ఇదే స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. మళ్లీ ఎప్పుడూ నెల్లూరు సిటీ సీటు గడప తొక్కలేదు. టీడీపీ ద్వారా ఆ కొరతను తీర్చుకోవాలని భావించినప్పటికీ..సాధ్యపడలేదు. టీడీపీలో చేరుతారా? లేదా? అనేది కూడా ఇప్పుడు అనుమానమేఈ క్రమంలోనే టీడీపీ అధిష్టానం అభ్యర్థిని ప్రకటించడం నెల్లూరు రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. మరోవైపు రెండు రోజుల్లో నెల్లూరులోకి ప్రవేశించనుంది లోకేష్ యువగళం యాత్ర. దీంతో రాజకీయ సమరం మరింత వేడెక్కబోతుంది.

శ్రీధర్ రెడ్డి, నారాయణ కాంబినేషన్..

2024 ఎన్నికల్లో నెల్లూరు సిటీ నుంచి నారాయణ పోటీ చేస్తుండగా, రూరల్ నుంచి దాదాపుగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఖరారైనట్టే లెక్క. ఈ ఇద్దరి కాంబినేషన్ నెల్లూరులో టీడీపీకి విజయం సాధించి పెడుతుందని తెలుస్తోంది. గత ఎన్నికల్లో ప్రత్యర్థులుగా ఉన్న వీరిద్దరూ ఈసారి కలసి పనిచేయబోతున్నారు. గతంలో నారాయణ ఓటమికోసం నెల్లూరు సిటీలో కూడా తన వ్యూహాలు అమలు చేశారు ఎమ్మెల్యే కోటంరెడ్డి. ఇప్పుడు ఆయన గెలుపుకోసం కృషిచేయబోతున్నారు. అందులోనూ కోటంరెడ్డి వైసీపీని వీడి బయటకొచ్చాక... అనిల్ వర్గం నుంచి తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో అనిల్ పై బదులు తీర్చుకోవాలంటే అక్కడ నారాయణ గెలిచి తీరాలి. అందుకే కోటంరెడ్డి టీమ్ కూడా నారాయణకు ఫుల్ సపోర్ట్ చేయబోతోంది. సిటీలో తనకున్న పలుకుబడి ఉపయోగించి నారాయణ గెలుపుకోసం కోటంరెడ్డి ప్రయత్నాలు చేయబోతున్నారు. నెల్లూరు సిటీలో నారాయణకు మంచి సంబంధాలున్నాయి. గత ఎన్నికల సమయంలో నెల్లూరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ పనులు జోరుగా సాగుతున్నాయి.

వాటి వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎక్కడికక్కడ రోడ్లు పగలగొట్టి పనులు మొదలు పెట్టడంతో.. ప్రజలు అవస్థలు పడ్డారు. ఆ అవస్థలన్నీ ఎన్నికల సమయంలో ఓట్ల రూపంలో నారాయణకు వ్యతిరేకంగా మారాయి. ఈసారి అనిల్ కి అలాంటి అభివృద్ధి పనులే ఆటంకంగా మారే అవకాశముంది. నెల్లూరు నగరంలో మొదలు పెట్టిన ఫ్లైఓవర్, ఇతర అభివృద్ధి పనులు పూర్తి కాలేదు. దీంతో అనిల్ పై ఆ వ్యతిరేకత కనిపించే అవకాశముందని తెలుస్తోంది.

# నల్లమల్ల అడవులకు నో ఎంట్రీ

కర్నూలు, జూలై 1, :తూర్పు కనుమల్లో భాగంగా ఉన్న నల్లమల అడవులు దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద అటవీ విస్తీర్ణంలో కలవి. ఈ అడవులు తెలుగు రాష్ట్రాల్లోని కర్నూలు, గుంటూరు, కడప, మహబూబ్నగర్, ప్రకాశం జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. దట్టమైన నల్లమల అడవిలో ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం సహా అనేక ప్రసిద్ధి ఆలయాలున్నాయి. అంతేకాదు దట్టమైన అటవీ ప్రాంతంలో పులుల అభయారణ్యం ఉంది. ఇది దేశంలో ఉన్న పులుల సంరక్షణ కేంద్రంలో ఒకటిగా ప్రసిద్ధిగాంచింది. ఈ అడవులలో చిరుతపులిని తరచుగా చూడవచ్చు. ఎంతో ఆహ్లాదకరమైన టూరిస్ట్ ప్రదేశం నల్లమల అడవిలోని అందాలను వీక్షించడానికి పర్యాటకులు పోటెత్తుతుంటారు. అయితే నల్లమల అటవీలోకి యాత్రికులను నిలిపివేస్తూ ఢిల్లీకి చెందిన పులుల సంరక్షణ సంస్థ ఆదేశాలు జారీ చేసింది. 30 సెప్టెంబరు 2023 వరకు నల్లమల అటవీ ప్రదేశాలలోని పర్యాటక ప్రదేశాలన్నింటిలోకి ఎంట్రీని నిలిపివేస్తూ జాతీయ పెద్ద పులుల సంరక్షణ సంస్థ (ఔెఅం) ఆదేశాలు జారీ చేసింది. పులులు, వన్య ప్రాణుల కలయిక కాలం ( గర్భందాల్చే కాలం) కనుక నాగార్జున సాగర్, శ్రీశైలం పులుల అభయరణ్యాలో ఉన్న పర్యాటక ప్రదేశాలన్నింటిలో మానవ సంచారాన్ని మూడు నెలల పాటు నిషేధం విధించింది. అంతేకాదు శ్రీశైలం క్షేత్రానికి వెళ్లిన వారు సమీపంలో ఉన్న ఇష్టకామేశ్వరి అమ్మవారి దర్శనం, నెక్కంటి జంగిల్ రైడ్ ను నిలిపివేశారు. అధికారులు విధించిన నిబంధనలు అతిక్రమించి ఎవరైనా అడవిలోకి అక్రమంగా ప్రవేశిస్తే ఆంధ్రప్రదేశ్ వన్యప్రాణి సంరక్షణ చట్టం -1972, అటవీచట్టం-1967, జీవ వైవిధ్య చట్టం -2002 ప్రకారం చర్యలు తీసుకుంటామని మార్కాపురం ఫారెస్ట్ డిప్యూటి డైరెక్టర్ విఘ్నేష్ అప్పావ్ హెచ్చరికలు జారీ చేశారు.



# స్త్రీ శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిన వెనిగండ్ల రాము

**మహిళలకు ఉపాధి అవకాశం కల్పించడమే స్త్రీ శక్తి ముఖ్య ఉద్దేశం**

**ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరత్వం సదించటమే లక్ష్యమన్న వెనిగండ్ల రాము**

**అందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం...... వెనిగండ్ల రాము**






గుడివాడ ప్రజాపాలన,ప్రతినిధి: గుడ్ మెన్ పేట వాటర్ ట్యాంక్ సమీపంలో వెనిగండ్ల రాము గారి ఆధ్వర్యంలో "మన గుడివాడ మన వెనిగండ్ల" అనే నినాదంతో స్త్రీ శక్తి పేరుతో మహిళలకు కుట్టు శిక్షణ మరియు స్వయం ఉపాధి కల్పన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా కుట్టు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఉచితంగా శిక్షణ ఇచ్చి వారిని అన్ని రకంగా ప్రోత్సహించడం జరుగుతుందని వెనిగండ్ల రాము వెల్లడించారు. మొట్ట మొదటిసారిగా స్త్రీ శక్తి కార్యక్రమాన్ని గుడ్ మెన్ పేటలో పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని ఏర్పాటు చేశామని వెల్లడించారు. రానున్న రోజుల్లో గుడివాడ నియోజకవర్గంలో ఇటువంటి ప్రాజెక్టులు మరిన్ని తీసుకొచ్చి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని వెనిగండ్ల రాము అన్నారు. శిక్షణ కాలం పూర్తయిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. సర్టిఫికెట్లు పొందిన ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని వెనిగండ్ల రాము భరోసా ఇచ్చారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిపోకుండా మీరు ఉంటున్న చోటే ఉపాధి కల్పించాలన్నదే నా ముఖ్య ఉద్దేశమని వెనిగండ్ల రాము అన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తానని వెనిగండ్ల రాము స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ విజయబాబు, తెలుగు మహిళ నాయకురాలు తులసి రాణి, తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మగడ్డ సత్య సాయి, మాజీ కౌన్సిలర్ బొంబాయి శీను, జోన్స్ దయానంద, తుమ్మలపల్లి సర్పంచ్ రాధాకృష్ణ, శంకరంపాడు సర్పంచ్ సుబ్బారావు, రామాపురం మాజీ సర్పంచ్ ఏసు పాదం, స్థానిక నాయకులు సురేంద్ర, పాపారావు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ,మండల కమిటీలని ప్రకటించిన జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు గొంప శివకుమార్



కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొంప శివకుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ,మండల కమిటీలను ప్రకటించారు. నియోజకవర్గ సంఘ యువజన అధ్యక్షుడిగా ఇసరపు సురేష్,మండల అధ్యక్షుడిగా మోరుకుర్తి నాగేంద్ర,ఉపాధ్యక్షులుగా రాజారపు చక్రరావు,కొర్ని ప్రకాష్ లని నియమించారు. ఈ సందర్భంగా గొంప శివకుమార్,కిర్లంపూడి మండల సంఘ అధ్యక్షుడు నైదాన రఘు మాట్లాడుతూ మిగతా కమిటీని త్వరలో ప్రకటిస్తామన్నారు. ఈ నెల 9వ తేదీన జరగబోయే ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ములాయం సింగ్ యాదవ్ విగ్రహావిష్కరణలో బీసీలంతా పాల్గొని ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ నెల 23వ తేదీన ప్రముఖ పారిశ్రామిక వేత్త బోడె రామచంద్రయ్య యాదవ్ బీసీల అభ్యున్నతికి స్థాపించబోయే నూతన పార్టీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రజా గర్జన సభని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కుండల శ్రీను,కొల్లు గంగాధర్, నాగళ్ల కుసరాజు,మోరుకుర్తి నాగ వినోద్, నాగళ్ల శివనాగేంద్ర,నైదాన రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజ్ చైతన్య వేదిక ఆధ్వర్యంలో పండగ సాయన్న సేవా పురస్కారాలు ప్రధానం ...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ లో పలు రంగాలలో సమాజానికి సేవలు అందిస్తున్న ముదిరాజ్ ప్రతిభ మూర్తులకు పండుగ సాయన్న సేవా పురస్కారాలు అందజేశారు ముదిరాజ్ చైతన్య వేదిక. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ముదిరాజ్ ల ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 128 మంది ముదిరాజ్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా స్వాతంత్ర్య సమరయోధురాలు 94ఏళ్ల కుందేటి పెద్దమ్మ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ చైతన్య వేదిక అధ్యక్షుడు శివ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు రమేష్ ముదిరాజ్ లతో పాటు కురుమూర్తి, నర్సింహా, కార్తీక్, పుష్పలత, అచ్చునురి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని దహన సంస్కారానికి ఆర్థిక సహాయం అందచేసిన గంథం నాగేశ్వరావు



మేడిపల్లి, జూలై 2 (ప్రజాపాలన ప్రతినిధి):రామంతాపూర్ డివిజన్ శ్రీరామ కాలనీకి చెందిన కత్తుల రమణ అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు దహన సంస్కారాల ఖర్చులకై రూ 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి మనో ధైర్యం నింపుతూ,మృతుని అత్మకి శాంతి చేకూరాలని అ భగవంతునికి మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జంగయ్య, వేముల చిన్న ,ముత్యాల మధు,రఘు గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## వ్యవసాయ బావిలో దూకి వివాహిత ఆత్మహత్య



శంకరపట్నం ఏప్రిల్ 2 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన బొజ్జ రాధ(45) అనే వివాహిత వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం ఆదివారం ఉదయం బావి గట్టున చెప్పులు, తన ఊత కర్ర పెట్టి బావిలోకి దూకినట్టు తెలిపారు. సమాచారం నిమిత్తం ఏఎస్ఐ మల్లారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రామచంద్రం సంఘటనా స్థలాన్ని సందర్శించి మృతదేహం నీటిలో మునిగి ఉండడంతో స్థానికులు స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బావిలో నుండి బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి ఆత్మహత్య గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతురాలికి యుక్త వయసుగల కుమారుడు కొద్ది సంవత్సరాల క్రితం చనిపోగా ఆ బాధతో మానసికంగా దెబ్బతిన్నట్లు స్థానికులు తెలిపారు.

## వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా వంగోజు సంపత్



శంకరపట్నం జూలై 02 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా కేశవపట్నం గ్రామానికి చెందిన వంగోజు సంపత్ ను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మార్కలక్ష్మణ్ గౌడ్, సయ్యద్ ఇలియాస్, ప్రధాన కార్యదర్శులుగా బొంగోని రాజమల్లు, జనగాం బుచ్చయ్య, సలహాదారులుగా గొడిశాల సదానందం, కర్తాల కృష్ణలను ఎన్నుకున్నట్లు తెలియజేశారు.

## బస్తీ సమస్యల పరిష్కారం కోసం బస్తీ నిద్ర చేపట్టిన కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి




మేడిపల్లి, జూలై 2 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ నియోజకవర్గం హౌసింగ్ బోర్డ్ డివిజన్లో బస్తీ సమస్యల పరిష్కారం కోసం బస్తీనిద్ర కార్యక్రమాన్ని చేపట్టిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ డివిజన్లో కైలాసగిరి, రాజీవ్ గాంధీ నగర్, నవోదయ నగర్, భక్షి గూడ,ఇందిరానగర్లలో గడపగడపకి కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. 9 ఏళ్లు గడుస్తున్న ఏ ఒక్కరికి కనీసం వృద్ధాప్య పింఛన్లు కానీ, వితంతు పింఛన్లు కానీ, రేషన్ కార్డులు కానీ, దళిత బంధుకాన్ని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కానీ, వారికి అందట్లేదని కాలనీ మహిళలు కంటతడి పెట్టి మరి వారి యొక్క సమస్యలను రాగిడి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. తొమ్మిది ఏళ్లు గడుస్తున్న అవే రోడ్లు సమస్యలు అవే డ్రైనేజీ సమస్యలు, మొద్దు నిద్రపోతున్న ప్రజాప్రతినిధులు అధికారులు. కైలాసగిరి, రాజీవ్ గాంధీ నగర్, నవోదయ నగర్, బక్షిగూడ, ఇంద్రనగర్ కాలనీలలో ఎక్కడి సమస్యలు అక్కడే కావున రాబోయేది వర్షాకాలం కాబట్టి చిన్న వర్షానికి కాలనీలన్ని జయలయం అవుతూ ఇబ్బందులు పడతారని కావున ముందస్తు చర్యగా వీటన్నిటిని పరిష్కరించాలని రాగిడి లక్ష్మారెడ్డి అధికారులను హెచ్చరించడం జరిగింది. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఇళ్ల పట్టాలు మంజూరు చేసి వారికి ఇవ్వడం జరిగిందని అప్పుడు వేసిన రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ ఉందని. ప్రజా సమస్యల పట్ల దగ్గరగా వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని బస్తీలో గడపగడపకు పాదయాత్ర చేస్తూ బస్తీ నిద్ర కార్యక్రమాన్ని చేపట్టి వారి సమస్యలు తెలుసుకున్న రాగిడి లక్ష్మారెడ్డి వెంటనే వీటన్నిటిపై తక్షణ పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామని, లేనియెడల కాలనీవాసులు అందరిచే ఎమ్మెల్యే ఇంటిని, కార్పొరేటర్ ఇంటిని, జిహెచ్ఎంసి కాప్రా ఆఫీస్ ని ముట్టడిస్తామని రాగిడి లక్ష్మారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పొలిపాక అంజయ్య, జలగం వెంకటేష్, రిజ్వాన్, మల్లికార్జున్, నవీన్, యాకయ్య, లాజరస్, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడల మల్లికార్జున గౌడ్, టిపిసిసి మైనార్టీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జెన్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పతి కుమార్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనార్టీ చైర్మన్ అబ్దుల్ రషీద్ ఆశు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ గణేష్ నాయక్, టిపిసిసి మైనారిటీ జనరల్ సెక్రెటరీ షేక్ మాదర్ వలీ, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలేరు జే నవీన్, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్, తెలంగాణ రాష్ట్ర మహిళా జనరల్ సెక్రెటరీ జమీల బేగం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్ణాకర్ గౌడ్, కాసుల పోచయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులను పార్టీలు నిర్లక్ష్యం చేస్తే భూస్థాపితం చేస్తాం

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి ముదిరాజులను పార్టీలు నిర్లక్ష్యం చేస్తే భూస్థాపితం చేస్తామని ఆల్ ఇండియన్ ముదిరాజ్కౌన్సిక్ ఉపాధ్యక్షులు భూపతి అన్నారు. తాండూర్లో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముదిరాజులు అన్ని పార్టీలలో ఎమ్మెల్యే టికెట్లు తీసుకొని గెలుపొందాలని ఆయన కోరారు. మాజీ మంత్రి మాణిక్ రావు రాష్ట్రంలో తిరుగులేని రాజకీయ నాయకునిగా ముదిరాజుల నుండి మంత్రి పదవి సాధించి పోరాటం చేశాడని అభివృద్ధికి బీసీల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. డిప్యూటీ స్పీకర్ జగన్నాథం బీసీల అభివృద్ధికి అభివృద్ధికి ముదిరాళ్ల అభివృద్ధికి కృషి చేయాలని నగరంలోని పెద్దమ్మకు పండుకోకూడదని విజయం సాధించే వరకు పోరాటం చేయాలనిజోలికి వస్తే పెద్దమ్మ తల్లి వారికి ముదిరాజుల జోలికి ఎవరైనా వస్తే వారికి అంతు చూసేదక్క ఉండదు అని పెద్దమ్మ వారికి వారికి చెప్పాలని కోరారు. వికారాబాద్ జిల్లా ముదిరాజుల యూత్ అధ్యక్షులు లంక నర్సింలు మాట్లాడుతూ యువత రాజకీయంలో రావడానికి ప్రజాసేవ చేయడానికి పూడుతత్వం పెంచుకోవాలని ముదిరాజులకు సేవ చేయడంలో మంచి ఉందని ఆయన అన్నారు. తాండూరులో ముది రాజులు సంవత్సరాల కాలం ప్రజాసేవ చేశారని ఎమ్మెల్యేలు మంత్రులుగా ఈ ప్రాంత ప్రాంతంలో సేవలు అందించారని అన్నారు. చేయడంలో కూడా ముందంజలో ఉండాలని ఆయన కోరారు. స్వర్గీయ చందరాష్ట్ర మంత్రి స్వర్గీయ చంద్రశేఖర్ గారి కుమారుడు తనయుడు ఎం నరేష్మహారాజ్ మాట్లాడుతూ ప్రజలకు నీతివంతమైన పాలన ధైర్యం శాంతి న్యాయం శాంతి అందించి మంచి వాళ్ల నా మంచి రచన అందించిన ఘనత ముదిరాజ్ పొందని ప్రాంతంలో మంత్రులుగా ముదిరాజుల పరిపాలించి మంచి పరిపాలన చేశారని ఆయన తెలిపారు. బిఎస్పి నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్ సంఘం నాయకుల%బ% ఉత్తంచందు రవి నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లి విహారిక కాలనీ నూతన అధ్యక్షులుగా ఎస్ సుధాకర్





మేడిపల్లి, జూలై 2 (ప్రజాపాలన ప్రతినిధి):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి విహారిక కాలనీ నూతన అధ్యక్షులుగా ఎస్ సుధాకర్ ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి రవీందర్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎస్ సుధాకర్. ప్రధాన కార్యదర్శిగా పుట్టా యాదగిరి రెడ్డి, కోశాధికారిగా జి శ్రీనివాస్ నాయక్,చైర్మన్గా బండారి రవీందర్, సలహాదారులుగా వి సురేష్ నాయక్, ఏవి రమణారెడ్డి, ఆర్ వెంకట్ రెడ్డి, ప్రదీప్, రావ్నూథ్ ఎన్నుకోబడినారు. విహారిక కాలనీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ స్థానిక కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ సహకారంతో కాలనీని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని, కార్పొరేషన్ పరిధిలోని ఆదర్శ కాలనీగా చేయడానికి శాయశక్తుల కృషి చేస్తామని అన్నారు. కాలనీ కమిటీ ఏర్పాటులో చైర్మన్ బండారు రవీందర్ కృషి మరువలేనిదని, కమిటీ సభ్యులను ఏకతాటిపై తీసుకు వచ్చినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విహారిక కాలనీ చైర్మన్ బండారి రవీందర్ మాట్లాడుతూ ఒక కాలనీ అభివృద్ధి చెందాలంటే కాలనీ వాసులు అందరూ ఏకతాటిపై ఉండాలని, సమస్యలను చర్చించుకోవాలని, అప్పుడే సమస్యకు మార్గం సుగుమవుతుందని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## ఆటో యూనియన్ సమస్యలు పరిష్కరిస్తా: బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, జూలై 2 (ప్రజాపాలన ప్రతినిధి) :ఆటో యూనియన్ సమస్యలు పరిష్కరిస్తానని బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ కట్ట మైసమ్మ దేవాలయం వద్ద జరిగిన ఆటో యూనియన్ నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించి తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి మాస శేకర్, ఆటో యూనియన్ అధ్యక్షుడు యాదగిరి, రఫిక్, మల్లేశ్, తిరుపతి, వెంకటేశ్,శివ శంకర్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ క్లీనర్స్ వెల్ఫేర్అసోసియేషన్ ఎన్నికలు



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి నియోజకవర్గం లారీ డ్రైవర్ క్లీనర్స్ వెల్పర్అసోసియేషన్ ఎన్నికలు శనివారం రోజు వైట్ ప్యాలస్ లో ప్రశాంతంగా జరిగాయి జావూర్ హుస్సేన్ 158 ఓట్లతో అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. మొహమ్మద్ మహిముద్ కు 83 ఓట్లు రాగా, షేక్ రాహుల్ 54 ఓట్లు రాగా షేర్ అలికి 46 ఓట్లు వచ్చాయి నలుగురు అభ్యర్థులు స్థానం కోసం పోటీ పడ్డారు శనివారం 6 గంటల వరకు ఓట్లు పోలయ్యాయి నలుగురు నువ్వా నేను అన్నట్లు ప్రచారం చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు ఎన్నికైన మొహమ్మద్ జావూరుకు ఎన్నికల అధికారి గోపాల్ సర్టిఫికెట్ను అందజేశారు. ఎన్నికైన అనంతరం అధ్యక్షులు ఎన్నికైన జాబుర్ను ఎన్నికల అధికారి రాజకీయ నాయకులు సన్మానించారు. తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి డ్రైవర్స్ , క్లీనర్స్ కోసం పదిలక్షల ఇన్సూరెన్స్ ఎమ్మెల్యే చేయనున్నారని 15 రోజుల్లో లేనివారికి ఇక్కడ క్యాంపు నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైసెన్సులు ఇప్పి అని ఉన్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు శ్రీశైలరెడ్డి అధ్యక్షులు జావుర్నును సన్మానించారు. ఈ కార్యక్రమంలో లారీ ఆది ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, గని కార్యాదర్శి నరసింహారెడ్డి, డ్రైవర్స్ క్లీనర్స్ మాజీ అధ్యక్షులు రావుపు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈడిబల్బులనే వాడదాం, విద్యుత్తును పొదుపు చేద్దాం



మధిర రూరల్ జూలై 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ శాఖ కార్యాలయంలోఒక ఎర్ర బల్బ్ తీసుకొనే విద్యుత్ తో 7 ఎల్ఈడి బల్బ్ లు వాడుకోవచ్చుజిల్లా డిస్ట్రిబ్యూటర్ రమేష్ విద్యుత్ వినియోగం నానాటికి పెరిగిపోతున్న ఈరోజుల్లో ఎల్ఈడి బల్బుల వాడకం ద్వారా కరెంటు పొదుపు చేయవచ్చు అని జిల్లా డిస్ట్రిబ్యూటర్ రమేష్ పేర్కొన్నారు. విద్యుత్ శాఖ వారి సహకారంతో బస్టాండ్ రోడ్ లోని కరెంట్ ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన ఎల్ఈడి బల్బుల క్యాంపులో కొనుగోలు చేసిన బల్బులకు 3 సంవత్సరాల వారంటీ ఉంటుందని తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు అందరు గత మూడు నెలలలోని క్యాటగిరి 1 కింద ఉన్న కరెంటు బిల్లు తీసుకొని వచ్చి 125 రూపాయలకు 5 ఎల్ఈడి బల్బులను తీసుకెళ్లాల్సిందిగా సూచించారు. అదేవిధంగా పనిచేస్తున్న పాత ఎర్ర బల్బులు మీ ఇంట్లో ఉన్నట్లయితే ఒక్కొక్క బల్బుకు పది రూపాయలు చొప్పున అందిస్తామని తెలియజేశారుఈ కార్యక్రమంలో మధిర కాంప్ ఇంచార్జి మాలతి, అభిజిత్ లతో పాటు విద్యుత్ వినియోగదారులు వ్యాపారి పురుషోత్తం, హెూమియో హాస్పిటల్ డాక్టర్ కిలారు కామేశ్వరరావు, మాటూర్ ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ జన గర్జన బహిరంగ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ పార్టీ అభిమానులు



మధిర జులై 2 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో అనేక గ్రామాల్లో జన గర్జనకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు అభిమానులు శాసనసభ్యులు సీఎల్పీ నేత మల్లు బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదిలాబాద్ నుండి ఖమ్మం నడిబొట్టు వరకు 1400 కిలోమీటర్ల పైచిలుకు పాదయాత్ర ముగింపు జన గర్జన సభ ఏర్పాటు చేయగా భావి భారత ప్రధాని గౌరవ శ్రీ రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేయుచుండగా మది ర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు శ్రేణులు తరలి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో చెబ్రోలు కృష్ణ షేక్ ఖన్న%శీ%సాహిబ్ నరేడ్ల వెంకటరెడ్డి తమ్మ మధుసూదన్ రెడ్డి విప్పల కృష్ణారెడ్డి శ్రీనివాసరెడ్డి పింగళి రామకృష్ణారెడ్డి గిన్నేపల్లి శ్రీనివాస్ కాసిపోయిన శేషు శిరం సుధాకర్ కాశి బోయిన కొండయ్య గంజి శివ దాసు వెంకటేశ్వరావు కొమ్ముకూరి నాగయ్య ఉప్పెలి నాగేశ్వరరావు చెబ్రోలు సాంబ వీర్ల వెంకయ్య తలుపుల భిక్షం తదితరులు పాల్గొన్నారు .

## శ్రీ విష్ణు "సామజవరగమన" లేటెస్ట్ వసూళ్లు ఇవే!




టాలీవుడ్ యంగ్ హీరో శ్రీ విష్ణు హీరోగా, రెబా మోనికా జాన్ హీరోయిన్ గా, రామ్ అబ్బరాజు దర్శకత్వం లో తెరకెక్కిన కామెడీ ఎంటర్టైనర్ సామజవరగమన. ఈ చిత్రం థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం రెండు రోజుల కంటే, మూడో రోజు మంచి వసూళ్లను రాబట్టడం జరిగింది. ఇప్పటి వరకు ఈ చిత్రం 12.96 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టడం జరిగింది. శ్రీ విష్ణు కెరీర్ లో ఎక్కువ వసూళ్లను రాబడుతున్న చిత్రం గా ఇది నిలిచింది. రిలీజ్ కి ముందు మంచి హైప్ ను ఏర్పరుచుకున్న ఈ చిత్రం, అందుకు తగినట్లుగా థియేటర్ల లో ప్రేక్షకులను అలరిస్తుంది. %సూఖ% ఎంటర్ టైన్మెంట్స్ మరియు హాస్య మూవీస్ పతాకాల పై రాజేష్ దండా నిర్మించిన ఈ చిత్రానికి గోపి సుందర్ సంగీతం అందించారు. ఈ చిత్రం లాంగ్ రన్ లో మంచి వసూళ్లను రాబట్టే అవకాశం ఉంది.

## "స్పై" లేటెస్ట్ వరల్డ్ వైడ్ కలెక్షన్స్.!





మన టాలీవుడ్ ప్రామిసింగ్ హీరో నిఖిల్ హీరోగా ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా దర్శకుడు గ్యారీ బి హెచ్ తెరకెక్కించిన పాన్ ఇండియా చిత్రం "స్పై". మరి యాక్షన్ థ్రిల్లర్ గా వచ్చిన ఈ చిత్రం నిఖిల్ కెరీర్ లోనే అధిక ఓపెనింగ్స్ ని డే 1 కి రాబట్టగా యూఎస్ లో కూడా ఇదే రేంజ్ పెర్ఫామెన్స్ ని అయితే కనబరుస్తుంది. ఇక వరల్డ్ వైడ్ గా ఈ చిత్రం మొత్తం మూడు రోజుల రన్ ని కంప్లీట్ చేసుకోగా ఈ మూడు రోజుల్లో అయితే ఈ చిత్రం 21.6 కోట్ల గ్రాస్ ని అయితే రాబట్టి స్టాండర్డ్ వసూళ్ళని రాబట్టింది. ఇక ఈ ఆదివారం కూడా మంచి వసూళ్లే రిజిస్టర్ అవుతున్నట్టు తెలుస్తుంది. మరి ఇవెలా ఉంటాయో చూడాలి. ఇక ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్, శ్రీచరణ్ పాకల సంగీతం అందించగా రానా జిష్ణు సేన్ గుప్త తదితరులు కీలక పాత్రల్లో నటించారు. అలాగే ఈ చిత్రాన్ని ఈడీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు.

# ఇప్పుడంతా ఓపెన్..సీక్రెట్స్ ఎక్కడండి!



మరాఠీ బ్యూటీ మృణాల్ ఠాకూర్ కి సీతారామం సక్సెస్ తో మంచి గుర్తింపు దక్కిన సంగతి తెలిసిందే. ఆ విజయంతో బిజీ హీరోయిన్ అవుతుందని భావించినా? అమ్మడి కెరీర్ ఆరకంగా ముందుకు వెళ్లలేదు. రెండవ ఛాన్స్ అందుకోవడానికి ఎక్కువగానే సమయం తీసుకుంది. ఇటీవలే లస్ట్ స్టోరీస్-2 వెబ్ సిరీస్ లో నటించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అమ్మడు రిలేషన్ షిప్స్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇప్పుడు నటీనటులంతా వాళ్ల వ్యక్తిగత జీవితాలకు సంబంధించి గురించి ఎంతో ఓపెన్ గా మాట్లాడు తున్నారు. ఇద్దరు సినిమా వాళ్లు అయితే అంతా ఓపెన్. ఒకవేళ భాగస్వామి వేరే రంగానికి సంబంధించిన వ్యక్తి అయితే విషయాన్ని సీక్రెట్ గా ఉంచుతున్నారు. గతంలో ఈ విషయం గురించి చెప్పడానికి చాలా మంది సెలబ్రిటీలు సంకోచించేవారు. కానీ ఇప్పుడా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అంతా చాలా ఓపెన్ గా ఉంటున్నారు. ఇలాంటి తరంలో పుట్టినందుకు చాలా ఆనందంగానూ ఉంది. గతంలో నేను కూడా నా ప్రేమ..బ్రేకప్ గురించి చాలా సందర్భాల్లో చెప్పాను. ఇలా షేర్ చేసుకోవడం మనసులో బాధని దించినట్లు అవుతుంది. చెప్పలేను అనుకున్న వాళ్లు చెప్పడానికి ముందుకు వస్తారంది. అలాగే లస్ట్ స్టోరీస్ గురించి మాట్లాడుతూ... ఈ వెబ్ సిరీస్ లో ఎన్నో ప్రేమ కథలు స్వచ్ఛంగా చూపించారు. ప్రేమలో నిజాయితీ ఎంత ముఖ్యమో చెప్పారు. యువత ఇలాంటి వాటి గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సిరీస్ చూస్తే వారికి ఎన్నో విషయాలపై అవగాహన వస్తుందన్నది నా అభిప్రాయం అని తెలిపింది. ఇక అమ్మడి సినిమాల సంగతి చూస్తే ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని 30వ సినిమాలో నటిస్తోంది. అలాగే విజయ్ దేవరకొండ సరసన అవకాశం అందుకుందని ప్రచారం సాగుతోంది.

# బన్వర్ సింగ్ తో పుష్పరాజ్ ఢీ..సొసైటీపై పంచ్!





బన్వర్ సింగ్ షెకావత్ పై పుష్పరాజ్ ఛాలెంజ్ తో పుష్ప మొదటి భాగానికి శుభం కార్డు పడింది. కోపంతో రగిలిపోయిన షెకావత్ నిక్కరుతో ఇంటికెళ్తాడు. కసితో ఉన్న పుష్పరాజల్ లుంగీ చుట్టుకుని పెళ్లి మండపా నికి వెళ్తాడు. ఇప్పుడంతా అయిపోయిందిగా! అని పుష్ప రాజ్ కి కాబోయే భార్య అంటే? కాదు..ఇప్పుడే మొద లైందని పుష్పరాజ్ రౌద్రంతో అంటాడు. దీంతో పుష్ప-2 కథ ప్రధానంగా ఆ రెండు పాత్రల మధ్య తిరుగు తుందని తేలిపోయింది. రెండవ భాగం మొత్తం ఇద్దరి ఈగో ఫ్యాక్టర్ మధ్య కథ నడుస్తుంది. దీంతో ఈ రెండు పాత్రల్ని సినిమాలో చాలా బలంగా ఉంటాయని అంచనా వేయొచ్చు. తాజాగా యూనిట్ వర్గాల నుంచి అందుతోన్న సమాచారం ప్రకారం ఇద్దరి మధ్య సాలిడ్ సన్నివేశాలు సుకుమార్ డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఇద్దరి ఈగోని బేస్ చేసుకుని వచ్చే సన్నివేశాలు నెక్స్ట్ లెవల్లోనే ఉంటాయంటున్నారు. ఇప్పటివరకూ ఇండియన్ తెరపై అంతటి బలమైన సన్నివేశాలు చూసి ఉండరని..ఎవరి ఊహకందని విధంగా ఆయా సన్నివేశాలు డిజైన్ చేసినట్లు వినిపిస్తుంది. ఇవి పక్కా సుకుమార్ మార్క్ సన్నివేశాలంటున్నారు. ఇంటర్నేషనల్ స్మగ్లర్ గా ఎదిగిన పుష్ప రాజ్ ని ఢీ కొట్టడం కోసం బన్వర్ సింగ్ కి ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహకారాలు అందడం.. వాటిని వ్యక్తిగత కక్షని తీర్చుకోవడం కోసం ఎలా దుర్వినియోగం చేస్తాడు? వంటి సన్నివేశాలు రా అండ్ రస్టిక్ గా చిత్రీకరిస్తు న్నట్లు తెలుస్తోంది. ఇక్కడ డబ్బు అనే అంశాన్ని కూడా ప్రధానంగా హైలైట్ చేయబోతున్నారుట. అన్ని ఉన్నా ఒక ఫేజ్ లో! ఈగో కారణంగా ఒంటరి వాడిగా మిగిలిపోయిన పుష్ప రాజ్ ని సినిమాలో చూపించబోతున్నారుట. ఈ సన్నివేశం తొలి భాగంపై వచ్చిన కొన్ని రకాల విమర్శలకు చెక్ పెట్టేలా ఉంటుందిట. స్మగ్లింగ్ చేసేవాడిని హీరోలా ఎలా చూపిస్తారని ఓ అవధాని విమర్శించిన సంగతి తెలిసిందే. అప్పట్లో సోషల్ మీడియాలో ఈ విమర్శ బలమైన చర్చకు దారి తీసింది. వాటికి రెండవ భాగంలో సమాధానాలు దొరుకుతాయని అంటున్నారు. మొత్తానికి పుష్ప-2 తో సుకుమార్ సొసైటీకి చాలా విషయాలే చెప్పబోతున్నట్లు తెలుస్తోంది.

# ఆదిపురుష్ ఇక కోలుకునే ఛాన్స్ లేనట్లే



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ఓం రౌత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఆదిపురుష్ జూన్ 16న ప్రేక్షకుల ముందుకొచ్చి మొదటి మూడు రోజులు అద్భుతమైన కలెక్షన్స్ రాబట్టింది. డివైడ్ టాక్ వచ్చిన్ కూడా అడ్వాన్స్ బుకింగ్స్ కారణంగా కలెక్షన్స్ 300 కోట్లు దాటిపోయాయి. నాలుగో రోజు నుంచి కంప్లీట్ గా డ్రాప్ కనిపించింది. ఈ డ్రాప్ అలాగే కొనసాగుతూ వచ్చింది. మొదటి వారం తర్వాత టికెట్ ధరలు తగ్గించడంతో ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి స్పందన వస్తుందని మళ్ళీ కలెక్షన్స్ పెరుగుతాయని చిత్ర యూనిట్ ఆశించింది. అయితే టికెట్ ధరల తగ్గుదల ఆదిపురుష్ ని ఏ మాత్రం బెన్ ఫిట్ కాలేదు. కలెక్షన్స్ మరింత మందగించాయి. దీంతో సినిమా ఓవరాల్ గా 450 కోట్లకి కూడా మించలేదని తెలుస్తోంది. అయితే లాంగ్ రన్ లో ఈ మూవీ బ్రేక్ ఎవెన్ అందుకుంటుందని డిస్ట్రిబ్యూటర్స్ పెట్టుకున్న ఆశలు గల్లంతు అయినట్లే. 16వ రోజు తెలుగు రాష్ట్రాలలో ఆదిపురుష్ చిత్రానికి వచ్చిన కలెక్షన్స్ 25 నుంచి 28 లక్షల షేర్ మాత్రమే వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా చూసుకుంటే 45 లక్షల వరకు షేర్ ని ఈ చిత్రం రాబట్టింది. ఓవరాల్ గా 285 కోట్ల వరకు షేర్ ని ఈ చిత్రం అందుకోగలిగింది. అయితే ఈ సినిమా టోటల్ బిజినెస్ 320 కోట్ల వరకు జరిగినట్లు తెలుస్తోంది. దానిని ఇక అందుకోవడం సాధ్యం కాదనే మాట వినిపిస్తోంది. మొత్తానికి ఆదిపురుష్ సినిమాపై వచ్చిన నెగిటివ్ రివ్యూలు వ్యతిరేకత ఈ చిత్రం కలెక్షన్స్ పై ఏ స్థాయిలో ప్రభావం చూపించింది అనేది ఈ రిజల్ట్ తోనే స్పష్టం అయిపోయింది. తెలుగులో కూడా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఆదిపురుష్ మూవీతో భారీ నష్టాలు మూటగట్టుకున్నట్లే అనే మాట వినిపిస్తోంది. రాధేశ్యామ్ తర్వాత ప్రభాస్ ఖాతాలో మరో పాన్ ఇండియా డిజాస్టర్ గా అధిపురుష్ చేరింది. అయితే డార్లింగ్ ఫ్యాన్స్ మాత్రం సలార్ సినిమాపై చాలా హోప్స్ పెట్టుకున్నారు. మరి యంగ్ రెబల్ స్టార్ ఈ చిత్రంలో సాలిడ్ సక్సెస్ ని తన ఖాతాలో వేసుకుంటాడని ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు.

# దేవర' పై మరో రూమర్ ?

ఎన్టీఆర్ కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమా చేస్తున్నాడు. అయితే, తాజాగా ఈ సినిమాకి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ గాసిప్ వినిపిస్తోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ డ్యూయెల్ రోల్ లో నటిస్తున్నాడు అని, ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే ఎన్టీఆర్ రెండో క్యారెక్టర్ కి సరసన సాయి పల్లవిని తీసుకున్నారని రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే, ఈ వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు అని తెలుస్తోంది. ఎంతైనా కొరటాల ఈ కథ కోసం చాలా నెలలు కసరత్తులు చేశాడు. మరి కథలో కొరటాల శివ ఎలాంటి ఎలిమెంట్స్ రాశాడో చూడాలి. ఇక ఎన్టీఆర్ – కొరటాల శివ కలయికలో ఈ సినిమా వస్తుండే సరికి, ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే ఎన్టీఆర్ – కొరటాల కాంబినేషన్ లో గతంలో వచ్చిన 'జనతా గ్యారేజ్' పెద్ద హిట్ కావడంతో ఈ సినిమాపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి.




Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/ 25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.